


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 28-07-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 272 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### సబ్బవరం-నర్సీపట్నం-తుని మధ్య రోడ్లను

## జాతీయ రహదారులగా అభివృద్ధి చేయండి

### హైవేస్ మంత్రి గడ్కరీకి వైఎస్సార్సీపీ ఎంపీల బృందం విజ్ఞప్తి



న్యూఢిల్లీ : విశాఖపట్నం జిల్లాలోని సబ్బవరం నుంచి నర్సీపట్నం, నర్సీపట్నం నుంచి తుని మధ్య ఉన్న రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయాలని వైఎస్సార్సీపీ ఎంపీలు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి, పార్టీ లోక్ సభాపక్ష నాయకులు పీవీ మిధున్ రెడ్డి నేతృతంలో ఎంపీల బృందం మంగళవారం గడ్కరీతో సమావేశమైంది. విశాఖ జిల్లాలో విస్తృతమైన రోడ్డు నెట్ వర్క్ ఉన్నప్పటికీ నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీ కారణంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని విజయసాయి రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సబ్బవరం జంక్షన్ నుంచి వెంకన్నపాలెం, చోడవరం, వడ్డాది, రావికమతం, కొత్తకోట మీదుగా నర్శీపట్నం వరకు ఉన్నరాష్ట్ర రహదారి (ఎస్‌హెచ్-009), అలాగే నర్శీపట్నం నుంచి గన్నవరం, కోటనందూరు మీదుగా తుని వరకు ఉన్న రహదారి (ఎస్‌హెచ్ -156) అత్యంత రద్దీ కలిగిన రహదారులైనందున వాటిని జాతీయ రహదారులగా తీర్చిదిద్దాల్సిన

తరువాయి 2లో..



## ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయండి

### కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రికి వైఎస్సార్సీపీ ఎంపీల వినతి

న్యూఢిల్లీ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రాష్ట్రానికి రావలసిన 6,750 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని వైఎస్సార్సీపీ ఎంపీలు మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయి రెడ్డి, పార్టీ లోక్ సభాపక్ష నాయకులు పీవి మిధున్ రెడ్డి సారథ్యంలో ఎంపీల బృందం మంత్రితో సమావేశమయ్యారు. ఉపాధి పనుల బకాయిల విడుదలతోపాటు

తరువాయి 2లో..

## మీరే మా బలం

### కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్



అమరావతి: గ్రామ, వార్డు సచివాలయాలను ఓన్ చేసుకోవాలని, వీటి సమర్థత మెరుగుపడాలంటే తనిఖీలు జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంపై ఆయన మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఐటీడీఏ పీవోలు, సబ్‌కలెక్టర్లు తనిఖీలు చేయాలన్నారు సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ వారానికి రెండు సార్లు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు 4 సార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఐటీడీఏ పీఓలు, సబ్ కలెక్టర్లు వారానికి 4 సార్లు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించమని చెప్పాం. 733 ఇనస్పెక్షన్లు మాత్రమే జరిగాయి 66.75శాతం మాత్రమే ఇనస్పెక్షన్లు చేశారు, కలెక్టర్లు 106శాతం, జేసీలు (గ్రామ సచివాలయాలు) 107 శాతం ఇనస్పెక్షన్లు చేశారు: వీరంతా బాగానే ఇనస్పెక్షన్లు చేశారు, కాని మిగిలిన వారు సరిగ్గా చేయలేదు, జేసీ రెవిన్యూ 78శాతం, జేసీ హౌసింగ్49శాతం, జేసీ ( ఏ అండ్ డబ్ల్యూ) 85శాతం, కార్పొరేషన్లలో మున్సిపల్‌కమిషనర్లు 89శాతం, ఐటీడీఏ పీఓలు 18శాతం, సబ్‌కలెక్టర్లు 21శాతమే ఇనస్పెక్షన్లు చేశారు వీరి ఫెర్మానెన్స్ చాలా బ్యాడ్‌గా ఉంది. వీరికి మెమోలు జారీచేయమని ఆదేశాలు జారీచేశాను వీరు ఇనస్పెక్షన్లు చేయకపోతే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు ఎలా తెలుస్తాయి, సకాలంలో పెన్షన్లు

తరువాయి 2లో..

## ప్రధాని మోదీతో సమావేశమైన దీదీ



వార్త 7 లో...

### ఏపీ ఉన్నత విద్యా మండలి

## కీలక నిర్ణయం

### ఈ ఏడాది ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజ్ తొలగింపు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజ్ తొలగించింది. ప్రతీ ఏటా ఇంటర్ మార్కులు ఆధారంగా ఎంసెట్‌లో 25శాతం వెయిటేజ్ ఇస్తున్న ఉన్నత విద్యామండలి.. కోవిడ్ కారణంగా ఇంటర్ పరీక్షలు రద్దు నేపథ్యంలో ఈ ఏడాది వెయిటేజ్ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంద శాతం ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగానే.. అగ్రికల్చర్, ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఉన్నత విద్యామండలి వెల్లడించింది.

## ఏపీ తీర ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ

### మెరైన్ ఎయిడ్స్ అండ్ నావిగేషన్ బిల్లుపై రాజ్యసభలో చర్చ

ఢిల్లీ: మెరైన్ ఎయిడ్స్ అండ్ నావిగేషన్ బిల్లుపై రాజ్యసభలో మంగళవారం చర్చ జరిగింది. వైఎస్సార్‌సీపీ తరఫున చర్చలో ఎంపీ మోపిదేవి వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాయపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు. విభజన చట్టం మేరకు ఈ పోర్టు అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఉన్న ఆరు లైట్ హౌస్ లను పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయా



లన్నారు. ఏపీ తీర ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మోపిదేవి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం





విశాఖపట్టణం : గ్రేటర్ విశాఖ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం ముగిసింది. అనంతరం సాయంత్రం వరకు కౌంటింగ్ కొనసాగింది. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు 10 మంది విజయం సాధించారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలో 67 మంది కార్పొరేటర్లు ఓటు హక్కును వినియోగించు కున్నారు. వారిలో 57 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మంది ఉండగా, స్వతంత్రులు 4, ముగ్గురు టీడీపీ, బీజేపీ 1, జనసేన 1, సీపీఐ 1 కార్పొరేటర్లు ఉన్నారు. ఈ ఎన్నికల్లో విజయంపై మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మెజారిటీ ఉన్నా టీడీపీ ఉనికి కాపాడుకోవడానికి పోటీ చేసిందని విమర్శించారు. ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని ఈ ఫలితాలతో రుజువైందన్నారు. పరిపాలన రాజధానికి గ్రేటర్ విశాఖ కీలక పాత్ర

తరువాయి 2లో..



# కోవిడ్‌పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్రంలో కోవిడ్‌ను బాగా అరికట్ట గలిగాం



అమరావతి: రాష్ట్రంలో కోవిడ్‌ను బాగా అరికట్టగలిగామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్పందన కార్యక్రమంపై ఆయన మంగళవారం కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కోవిడ్‌పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. కరోనా అనుమానంతో ఎవరైనా వస్తే ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయాలన్నారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఈ-క్రాప్‌పై దృష్టి ఉంచాలని సీఎం సూచించారు. ఈ-క్రాప్ జరగని రైతు ఉండకూడదని, డాక్యుమెంట్ల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదన్నారు. కచ్చితంగా అడ్వైజరి సమావేశాలు జరగాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్‌బీకేలో రైతుల నుంచి వచ్చే సలహాలు తీసుకోవాలన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు మార్కెట్‌లోకి రాకుండా చూడాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. జగనన్న పచ్చతోరణం కింద ఆగస్టు 15 నుంచి 31 వరకు కోటి మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు.

# వర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చే అసత్య ప్రచారాలు మానుకోవాలి

### - ఏయూ పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు డిమాండ్



విశాఖ సిటీ :ఏ యూ ప్రతిష్ట ను దిగజార్చే అసత్య ప్రచారాలు కార్యక్రమాలు తక్షణం ఉపసంహరించుకోవాలని ఏ యూ పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధి వైసీపీ నేత ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి జీవీఎంసీ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ సంయుక్తంగా డిమాండ్ చేశారు.అనారోగ్యం కారణం గా ఆవు చనిపోయిందని డాక్టర్ చెప్పినప్పటికీ ఆవు మృతి ని కూడా కొందరు రాజకీయ స్వార్థంతో కులాలకు మతాలకు అంటగట్టడం నీతిమాలిన చేష్టలు దురదృష్టకరమని అన్నారు .ఏ యూ ఆస్తులు పరిరక్షణ కోసం వాటిని సంరక్షించే బాధ్యత భద్రతా సిబ్బంది కి ఉందన్న విషయం అవగాహనా లేకుండా ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అన్నారు .భద్రతా చర్యల్లో భాగంగా భద్రతా అధికారి ఆంక్షలు విధించడం వారి విధులు నిర్వహించడంలో భాగమని అవగాహనా లేదా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు .గోవు కు పూజించాలి తప్ప గోవు మరణం తో రాజకీయము చేయడం తగదని హితువు పలికారు .విచారణకమిటీ ద్వారా నిజానిజాలు వెలుగు చూస్తాయన్నారు .దేశ విదేశ విద్యార్థులు విద్య అభ్యసించే ఏ యూ ప్రశాంత వాతావరణం ను చెడగొట్టాలని చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే అని ఈ సందర్భంగా హెచ్చరించారు .కార్యక్రమంలో శ్యామ్ రాజు పాల్గున్నారు . ఏ యూ కు చెందిన స్థలాలు తోపాటు సమీపంగా గల శివాజీపాలెం రోడ్ దరి ఆవులు గేదెల విసర్జనలతో అపరిశుభ్రంగా మారుతుండడం పై ఏ యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

## జివిఎంసి కి ఎన్నికైన స్థాయి సంఘం సభ్యులు

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు జరిగిన స్థాయి సంఘం ఎన్నికలలో వైఎస్ఆర్ సి పి కి చెందిన 10 మంది సభ్యులు ఎన్నికయ్యారని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. మొత్తం 67 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, అందులో 66 ఓట్లు చెల్లిన ఓట్లుగా, ఒక ఓటు చెల్లని ఒటుగా పరిగణలోనికి తీసుకోవడమైనదని, గెలిచిన అభ్యర్థులకు పోలిన ఓట్లు వివరాలు ఈ విధంగా ఉన్నాయన్నారు. ఉరుకూటి రామచంద్ర రావు కు 65, గులిగిందల లావణ్య కు 65, బెన్న జానకీ రాం కు 65, తిప్పల వంశీ రెడ్డికి 65, వావిలపల్లి ప్రసాద్ కు 65, ముమ్మన దేముడు కు 65, మండపాటి సునీతకు 65, దొలపల్లి ఏడుకొండల రావు కు 64, మొల్లి లక్ష్మి కి 64, కెవిఎన్ శశికళ కు 64 ఓట్లు వచ్చాయని కమిషనర్ తెలిపారు.



గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీకి జరిగిన ఎన్నికలలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది ఇందులో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ 50 వ వార్డ్ కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా విజయం సాధించిన సందర్భంగా ఆయనకు విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి,నెడ్ క్యాప్ చైర్మన్ & విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని చిరు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యార్థులకు గీతంలో కోవిడ్-19 టీకా



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు అభ్యసిస్తూ వసతిగృహలలో ఉంటున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థులకు మంగళవారం కోవిడ్-19 టీకా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గీతం విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయం యాజమాన్యం కోవేక్సిన్ టీకాను ప్రత్యేకంగా ప్రభుత్వ అనుమతితో సమకూర్చుకుంది. కోవిడ్-19 జాగ్రత్తల చర్యలలో భాగంగా ప్రస్తుతం బోధన, బోధనేతర సిబ్బంది తప్పనిసరిగా టీకా వెయించుకోవాలన్న నిబంధన ఉంచారు. కాగా వసతిగృహలలో ఉంటున్న విదేశీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో కోవిడ్-19 టీకా వేయిడంతో గీతం ప్రాంగణాన్ని సురక్షిత ప్రాంగణంగా నిలపడానికి వీలుపడుతోందని అధికారులు పేర్కొంటున్నారు. విదేశీ విద్యార్థుల ఆరోగ్య భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అంతర్జాతీయ విద్యార్థి వ్యవహరాల డైరక్టర్ ప్రొఫెసర్ కె.పి.కిషన్ తెలిపారు.

## ఘనంగా భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 6 వర్ధంతి వేడుక



గాజువాక : బిసి రోడ్ టి ఎన్ ఆర్ క్యాంపస్ 2 వద్ద మర్దిపూడి పరదేశి గారి ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం 6 వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఓ పేద కుటుంబంలో జన్మించి తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరం లో ఆయన విద్య అభ్యసించి అంచెలంచెలుగా శాస్త్రవేత్తగా ఎంతో మంది విద్యార్థులకు ఉపన్యాసం అందించి ఆయన ఈ దేశానికి రాష్ట్రపతి ఉండేటప్పుడు ఈ దేశానికి ఎనలేని సేవలందిస్తూ భారతదేశం ప్రజలు గర్వంగా చెప్పుకునే విధంగా అనేక సేవలు చేశారని కొనియాడారు. అబ్దుల్ కలాం కు చిన్న పిల్లలంటే ఎనలేని ప్రేమ అని,స్కూల్లో చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఎక్కువగా చదువుకొని లాయర్, డాక్టర్, శాస్త్రవేత్తగాలుగా ఎదగాలని సూచనలు ఇచ్చేవారని,అటువంటి మహనీయుడు అబ్దుల్ కలాం వర్ధంతి,జయంతి జరుపుకోవడం రాబోయే తరానికి కూడా ఈ విషయాలన్నీ తెలియపరచాలని దేవన్ రెడ్డి కోరారు.

సభాధ్యక్షులు వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారడు పూడి పరదేశి, 75 వ వార్డు ఇంచార్జ్ గొందేశి శ్రీనివాస్ రెడ్డి, పల్ల పెంటారావు ధర్మాల శ్రీనివాస్ రెడ్డి చిత్రాడ వెంకటరమణ, గొం దేశి వెంకట రమణారెడ్డి, గంగుల రోజా రాణి, ఇసుక పట్ల మేర బాయ్, సంపంగి ఈశ్వరరావు ,గొరుసు సత్యం, పిట్ట రెడ్డి, పాము రామ్ శాస్త్రి, మలకపల్లి వెంకటేష్, దా నప్పుడు, తాటికొండ జగదీష్ , ప్రకాష్, ఎండీ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్, డిప్యూటీ మేయర్





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు జరిగిన స్థాయి సంఘం ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్.

## మాజీ మంత్రి దేవినేని ఉమా వాహనంపై రాళ్లదాడి

జి.కొండూరు: మాజీ మంత్రి, తెదేపా సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు వాహనంపై వైకాపా వర్గీయులు రాళ్లదాడికి దిగారు. కొండపల్లి అటవీప్రాంతంలో అక్రమమైనింగ్ చేస్తున్నారనే ఆరోపణలపై దేవినేని ఉమా పరిశీలనకు వెళ్లారు. తిరిగి వస్తుండగా ఉమా కారును జి.కొండూరు మండలం గడ్డమణుగ గ్రామం వద్ద వైకాపా వర్గీయులు అడ్డుకున్నారు. వాహనం చుట్టుముట్టి దాడికి దిగారు. రాళ్లదాడిలో కారు అద్దాలు ధ్వంసమైనట్టు సమాచారం. మైలవరం వైకాపా ఎమ్మెల్యే వసంతకృష్ణప్రసాద్ అనుచరులే దాడికి పాల్పడ్డారని దేవినేని ఉమా ఆరోపించారు. తెదేపా, వైకాపా వర్గాలు ఘటనాస్థలికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఉమా వాహనాన్ని అక్కడి నుంచి తరలించారు.

మొదటి పేజీ తరువాయి

# సబ్బవరం-నర్సీపట్నం-తుని మధ్య రోడ్లను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయండి

అవసరం ఉందని ఆయన వివరించారు. ప్రతిపాదించిన ఈ రెండు జాతీయ రహదారుల పొడవు 109 కిలోమీటర్ల వరకు ఉంటుందని చెప్పారు. ఈ రెండు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులగా అభివృద్ధి చేయడం వలన అవి కోల్‌కత్తా- చెన్నై, రాయపూర్-విశాఖపట్నం, రాజమండ్రి నుంచి కొయ్యూరు, పాడేరు, చింతపల్లి, లంబసింగి, అరకు, బౌదర మీదుగా విజయనగరం వరకు ప్రతిపాదించిన (ఎన్‌హెచ్ 516ఈ) జాతీయ రహదారి, పెందుర్తి నుంచి కొత్తవలస, లక్కవరపు కోట, శృంగవరపు కోట మీదుగా బౌదర వరకు ప్రతిపాదించిన ఎన్‌హెచ్ 516బీలతో అనుసంధానం చేయడానికి మార్గం సుగమం అవుతుందని విజయసాయి రెడ్డి తెలిపారు. అలాగే వడ్డాది నుంచి పాడేరు, అనకాపల్లి నుంచి చోడవరం, నర్సీపట్నం నుంచి తాళ్ళపాలెం, నర్సీపట్నం నుంచి రేవుపోలవరం రాష్ట్ర రహదారులు కూడా జాతీయ రహదారులతో అనుసంధానం అవుతాయి. దీని వలన విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లా రోడ్డు అనుసంధానం జరిగినట్లు అవుతుంది. మన్యంలోని అరకు, పాడేరు వంటి ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడం వలన గిరిజనులు తమ అటవీ ఉత్పాదనలను త్వరితగతిన తమ సమీప మార్కెట్లకు తరలించే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీల బృందంలో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బీ.సత్యవతి, అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, విశాఖపట్నం ఎంపీ ఎం.వీ.వీ. సత్యనారాయణ, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్, పిల్లి సుభాష్‌చంద్ర బోస్, మోపిదేవి వెంకటరమణ, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంజీవ్ కుమార్, (వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు ఉన్నారు.

# మీరే మా బలం

వస్తున్నాయా రేషన్‌కార్డులు వస్తున్నాయా? లేదా అని ఎవరికి తెలుస్తుంది. మనం వెళ్లపోతే ఎలా తెలుస్తాయి. తప్పులు జరిగాయని తెలిస్తే.. వాటిని రిపేరు చేసుకునే అవకాశం ఉంటుంది. అసలు వెళ్లకపోతే.. ఎలా తెలుస్తాయి మొదట మనం మనుషులం.. ఆతర్వాతే అధికారులం, మానవత్వం చూపడం అనేదిమన ప్రాథమిక విధి పేదల గురించి మొదట మనం ఆలోచించాలి, వచ్చే స్పందన నాటిని నిర్దేశించిన విధంగా నూటికి నూరుశాతం గ్రామ, వార్డు సచివాలయాలను పర్యవేక్షణ చేయాలి, డీబీటీ పథకాల్లో సోషల్‌ఆడిట్‌కోసం జాబితాను ప్రదర్శిస్తున్నారా? లేదా? చూడాలి బియ్యంకార్డు, పెన్షన్ కార్డు, ఇళ్లపట్టాలు, ఆరోగ్యశ్రీ పథకాలు అత్యంత ముఖ్యమైనవి, నిర్దేశించుకున్న సమయంలోగా అర్హులకు అవి అందాలి: ప్రతి అర్హుడికీ ఇవి అందాలి, మనకు ఓటు వేయని వారికి కూడా అందాలి, అనర్హులకు అందకూడదు వీటిని స్వయంగా పరిశీలించాలి, పర్యవేక్షణ, సమీక్ష చేయాలి గ్రామ, వార్డు సచివాయాలను సందర్శించి వెరిఫికేషన్ ప్రాసస్ సరిగ్గా జరుగుతుందా?లేదా?చూడాలి ఏమైనా లోపాలు ఉంటే మా దృష్టికి తీసుకురావా వెంటనే సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది మీరే మాకు కళ్లు, చెవులు, మీరే మా బలం: అందుకనే మీరు క్షేత్రస్థాయికి వెళ్లి.. పరిశీలనలు చేయాలి పథకాలకు సంబంధించి పోస్టర్లు ఉంచుతున్నారా?లేదా? సంక్షేమ క్యాలెండర్ ఉంచారా లేదా? ముఖ్యమైన ఫోన్‌నంబర్లు ప్రదర్శిస్తున్నారా? లేదా? సోషల్ ఆడిట్ కోసం జాబితాలు ఉంచుతున్నారా? లేదా? సర్వీసులన్నీ... నిర్దేశిత సమయంలోగా అందిస్తున్నారా? లేదా?హార్డ్ వేర్ సరిగ్గా ఉందా? లేదా? ఇవన్నీ పరిశీలనలు చేయాలి, రిజిస్టర్లు, రికార్డులు సరిగ్గా చేస్తున్నారా? లేదా? చూడండి, బయోమెట్రిక్ అటెండెన్స్ సరిగ్గా జరుగుతోందా?లేదా చూసుకోండి వీటిని పట్టించుకోకపోతే గ్రామ, వార్డు సచివాలయాలు సమర్థవంతంగా పనిచేయవు

అధికారులు వస్తున్నారంటే... సేవలు సమర్థవంతంగా అదించడానికి ప్రయత్నిస్తారు. ఇంకా 2 శాతం గ్రామ, వార్డు సచివాలయాల్లో హాజరు గణనే ఉండడంలేదు, 1.42 లక్షలమంది సిబ్బంది ఉంటే... 1.28 మంది హాజరు గణించడంలేదు

ఇక్కడ సరిదిద్దాల్సి ఉంది. ఇలా ఉంటే ఆశించిన ఫలితాలను అందుకోలేం: వచ్చే స్పందనలోగా మళ్లీ ఇలాంటి పరిస్థితులు ఉండకూడదు: మీకు మెమోలు ఇవ్వడం అన్నది నాకు చాలా బాధ కలిగించే విషయం, నా పనితీరుమీద నేను మెమో ఇచ్చుకున్నట్టే వచ్చే స్పందన లోగా కచ్చితంగా అనుకున్న విధంగా అధికారులు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలి, ఆగస్టు 10న నేతన్న నేస్తం విద్యాకానుక ఆగస్టు 16న రూ. 20వేల లోపు డిపాజిట్‌చేసిన అగ్రిగోల్డ్ బాధితులకు ఆగస్టు 24న డబ్బు ఇస్తాం ఎంఎస్‌ఎంఈలకు, స్పిన్నింగ్‌మిల్స్‌కు ఆగస్టు 27న ఇన్సెంటివ్‌లు ఇస్తాం. ఈ మేరకు కలెక్టర్లు సన్నద్ధంగా ఉండాలి

## ఉపాధి హామీ బకాయిలు విడుదల చేయండి

ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 150కి పెంచాలని కోరారు. ఈ మేరకు ఎంపీలందరూ సంతకాలు చేసిన వినతి పత్రాన్ని మంత్రికి అందచేశారు. వైఎస్సార్సీ ఎంపీల బృందం మంత్రితో జరిపిన భేటీలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 18.4 కోట్ల పని దినాలను కల్పించి దేశంలోనే అత్యధిక పని దినాలు కల్పించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రికార్డు నెలకొల్పిందని తెలిపారు. కేవలం మూడు నెలల వ్యవధిలోనే 16.7 కోట్ల పని దినాలను కల్పించి కూలీల బడ్జెట్‌లో 83.5 శాతం వినియోగించుకుంది. ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి అత్యధిక ఉపాధి కల్పించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. 2006లో దేశంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు ప్రారంభమైన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఈ పథకం కింద ఉపాధి కల్పించింది ఆంధ్రప్రదేశ్ మాత్రమే. కోవిడ్ మహమ్మారి సృష్టించిన విలయం నేపథ్యంలో ఉపాధి పనులకు ఏర్పడిన డిమాండ్ దృష్ట్యా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పేదలకు కనీసం ఒక కోటి పని దినాలు కల్పించాలని గత ఏప్రిల్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని తొమ్మిది జిల్లాల్లో విజయవంతగా చేరుకోగలిగినట్లు చెప్పారు. గ్రామీణ ఉపాధి పథకం అమలులో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఈ పథకాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి చొరవ తీసుకోవలసిందిగా విజయసాయి రెడ్డి మంత్రిని కోరారు. ఆ చర్యలలో భాగంగా పెండింగ్‌లో ఉన్న 6,750 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. పని దినాలను 100 నుంచి 150కి పెంచాలి. అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ ఖర్చును 20 లక్షల రూపాయలకు పెంచాలి. దీని వలన ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఉపయుక్తంగా ఉండే టాయిలెట్లు, పరిశుభ్రమైన తాగు నీరు, క్రీడా సౌకర్యాల కల్పిన కోసం ఉపాధి పథకం కింద ఇచ్చే మొత్తాన్ని 15 లక్షలకు పెంచాలి. మిగిలిన 5 లక్షల రూపాయలు ఐసీడీఎస్ వాటా కింద చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే రాళ్ళు పాతే కూలీలకు వేతనాలను ఉపాధి పథకం కింద వినియోగించుకునేందుకు అనుమతించాలని విజయసాయి రెడ్డి మంత్రిని కోరారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పథకం కింద లేబర్ బడ్జెట్‌ను సవరించాలని కోరారు. కాఫీ తోటల పెంపకంతో గిరిజనులను ఆదుకోండి... ఉపాధి హామీ పథకం కింద గిరిజనులు కాఫీ తోటల పెంపకాన్ని చేపట్టేందుకు అనుమతించాలని విజయసాయి రెడ్డి గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీని వలన ప్రధానంగా విశాఖపట్నం జిల్లా పాడేరులోని నిరుపేద గిరిజనులకు ఎంతో మేలు చేసినట్లువుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాలలో రబ్బర్ తోటల పెంపకాన్ని ఉపాధి హామీ కింద చేర్చినట్లుగానే విశాఖపట్నం మన్యం ప్రాంతంలో గిరిజనులకు ఉపాధి కల్పించేందుకు కాఫీ తోటల పెంపకాన్ని కూడా ఈ పథకం కింద చేర్చాలని మంత్రికి విన్నవించారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయం

పోషిస్తుందని చెప్పారు. తమకు ఏ పార్టీలు పోటీనే కాదు అని స్పష్టం చేశారు. టీడీపీ ఎన్ని కుట్రలు చేసిన విశాఖ అభివృద్ధిని అడ్డుకోలేరని తెలిపారు. విశాఖలో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు అని పార్టీ నేతలు విమర్శించారు. గ్రేటర్ విశాఖలో గెలిచి మరోసారి సత్తా చాటామని.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ తాము ఘన విజయం సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# మాస్క్ లేకుండా ప్రయాణీకులను వాహనములోనికి అనుమతించరాదు





విశాఖపట్నం : ఉప రవాణా కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఆటో డ్రైవర్లకుకోవిడ్ నిబంధనలన పై నో మాస్క్ - నో రైడ్ అను నినాదం పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. డిటిసి రాజారత్నం మాట్లాడుతూ ఆటో లలో ప్రయాణీకులను ఎక్కించుకొనేటప్పుడు వారు విధిగా మాస్కులు ధరించే విధంగా చూడాలని, మాస్కులు లేనిదే వాహనములోనికి ప్రయాణించనివ్వదని, అలాగే ప్రతి ప్రయాణం తర్వాత వాహనాన్ని 1 శాతం హైపోక్లోరైడ్ ద్రావనంతో శుభ్రపర్చాలని తెలియజేశారు. డ్రైవర్లు కూడా మాస్కును ధరించాలని, వాహనంలో సానిటైజరును అందుబాటులో ఉంచాలని, తప్పని సరిగా తరచూ చేతులనుశుభ్రపర్చుకోవాలని తెలియజేశారు. మరియు ఆటోలకు బ్రౌచర్స్‌ను అతికించారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్ శ్రీనివాస్, యం.వి.ఐ లు ఆర్. అనిల్, శ్రీ సంజీవరావు, ఏ.యం.వి.ఐ లు, ఐశ్వర్య లక్ష్మి, నవీన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ రక్షణకే పోరాటం ఉధృతం చేస్తాం






విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ను, ప్రభుత్వ రంగంను అమ్మితే బీజేపీ నాయకుల్ని పంచెలూడదేసి తరుముతం. విశాఖ నగరం గాంధీ ధర్నా చౌక్ వద్ద 117రోజు దీక్షల్లో జివిఎంసి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పథకంశెట్టి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆస్తులను, వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేవాడు దేశభక్తుడు ఎలా అవుతాడని ప్రశ్నిస్తూ ఉన్నాం. ఆగస్టు 1,2 తారీకుల్లో స్టీల్ ఉద్యోగుల నిరసన ల సందర్భంగా పార్లమెంటు లో ప్రైవేటీ కరణను విరమించి, గనులు కేటాయిస్తామని మోడీ ప్రకటించక పోతే విశాఖ కార్మిక వర్గం బిజెపి నాయకుల్ని పంచేలూడదీసి తరుముతామని హెచ్చరించారు.

హిందువులకు అన్యాయం అవు తున్నదని గగ్గోలు పెట్టే బీజేపీ నాయకులను విశాఖ స్టీల్ ఉద్యో గులు హిందువులు కారా? అని ప్రశ్నిస్తున్నారు. మువ్వన్నెల జెండాను వ్యతిరేకించిన ఆర్ ఎస్ ఎస్, గాంధీని చంపిన గాడ్సే వారసులైన అర్‌యస్‌యస్, బీజేపీ పార్టీ వాళ్లు దేశభక్తులు ఎలా అవుతారని ప్రశ్నిస్తున్న ఈ దీక్షలో ఆర్.శ్రీను, సూరిబాబు, మహేశ్వరి తదితరులు నాయకత్వం వహించారు.

# సింహాద్రి నాధుని కి రూ.1,16,000 విరాళం





సింహాచలం:శ్రీవరాహలక్ష్మీనృసింహస్వామివారికి విశాఖపట్నం ఎంవీపీ కాలనీకి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ జీ. హరివెంకట నారాయణమూర్తి రూ.1,16,000 (లక్షా పదహారువేల రూపాయలు) విరాళం అందించారు. ఈ మేరకు పీఆర్వో ఆఫీసులోని డొనేషన్ల కౌంటర్లో మూడు చెక్కులను అందించారు. హరి నారాయణ మూర్తి తన పేరుతో లక్ష, భార్య పూర్ణిమ పేరుతో ఎనిమిదివేలు, కుమార్తె ఉమ దివ్యతేజశ్విని పేరుతో మరో ఎనిమిదివేలు విరాళమిచ్చారు. మొత్తం రూ.1, 16,000 నిత్యన్నదానానికిచ్చారు. తన కుమార్తె పుట్టిన రోజైన నవంబర్ 17న భక్తులకు అన్నదానం చేయాలని కోరారు హరి వెంకట నారాయణమూర్తి. ప్రొటోకాల్ ప్రకారం ఆయన కుటుంబానికి కండువావేసి దర్శన భాగ్యంతోపాటు ఆశీర్వచనం, ప్రసాదం అందించారు అధికారులు.


## 27వవార్డు లో నిరుపేద వైస్సార్సీపీ నాయకులు
## 200 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం: 27వవార్డు పరిధిలో అశోకనగర్, అసిల్ మెట్ట కార్యాలయం వద్ద 200 మంది నిరుపేద వైస్సార్సీపీ కుటుంబాలకు అక్షయపాత్ర సంస్థ ద్వారా దాసు సహకారంతో 27వార్డ్ వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గ నైజర్ దాసు మాట్లాడుతూ విశాఖపట్నం లో సుమారుగా 18,000 మందికి పైగా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ నిరుపేదవాడి గుండెచప్పుడు తెలిసిన మహోన్నతమైన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని,కరోనా ట్రీట్మెంట్ ఆరోగ్యశ్రీ చేర్పించిన ఘనత పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం, ఆశాజ్యోతి, అపద్భాంధవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాటు, 27వవార్డు వైస్సార్సీపీ వార్డ్ ప్రెసి డెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ అమ్మాజీ, శ్యామ్ ప్రసాద్, కే.ఆర్.రెడ్డి, ముజేబుఖాన్, వైస్సార్సీపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డు లో పర్యటన పలు సమస్యలపై
## అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్ పీవీ





సింహాచలం : 98వ కార్పొరేటర్ పిసిని వరహనరసింహం (పి.వి)మార్నింగ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా వార్డు పరిధిలోని ప్రియగార్డెన్స్ లో కె. చక్రవర్తి గారు జోనల్ కమీషనర్, జోన్ %--ఎ×××%తో కలసి తెల్లవారుజామునుంచే పర్యటించారు. ఇందులో బాగంగా ప్రియగార్డేన్స్ లో కాలువలు, రోడ్లు పరిశుభ్రంగా లేవు అని శానిటరీ ఇన్స్పెక్టర్ ను తక్షణమే తగు చర్యలు తిసుకోనమని ఆదేశించారు.

ప్రియగార్డేన్స్ లో వున్న కాలనీ నివాసులతో కాల నుక్రమంగా దోమల వలన వచ్చే వ్యాదులు, అనగా డెంగ్యు, మలేరియా మొదలగు వ్యాదులగురించి అవగాహన కల్పించారు మరియు డోర్ టు డోర్ చెత్త సేకారణ లో బాగంగా తడి చెత్త -పొడి చెత్త విడివిడిగా ఇవ్వవలసినదిగా తెలియజేస్తు, స్వచ్ఛ సర్వేక్షన్ లో విశాఖ నగర అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరడమైనది.

ఈ పర్యటనలో ఎ.సి.పి. కృష్ణా రావు గారు, ఏ.ఇ.భాగ్యశ్రీ, 98 తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచదర్ల శ్రీనివాస్, మలేరియా సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సమతా కళాశాలలో
# ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం



విశాఖపట్నం : సమత కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల లో కలాం చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. ఎస్.విజయరవీంద్ర మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారి ఆశయాలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని మరియు కలాం రాసిన 'కలలు కనండి సాకారం చేసుకోండి' మొదలగు పుస్తకాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా చదవాలని సూచించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కలాం గారు భారత జాతికి చేసిన సేవలను మరియు రాష్ట్రపతిగా దేశంలో అత్యున్నత పదవి పొందిన టువంటి అబ్దుల్ కలాం గురించి ఎన్నోవిషయాలు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ ఆఫీసర్స్ జి . వెంకటేశ్వర రావు గారు, డాక్టర్ బి రాజేష్ కుమార్ గారు, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఫిషరీస్ సెల్ సమీక్ష సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఫిషరీస్ సెల్ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి విచ్చేశారు. ఈ సమావేశంలో మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు కదిరి పోలరాజు, కో కన్వీనర్ గా కొల్లు శ్రీనివాస్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మత్స్యకార సంక్షేమం కోసం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన అనే పథకాన్ని ప్రవేశపెట్టారని, అదే విధంగా పోర్టులు, సాగరమాల, సాగర విజన్ వంటి అనేక ప్రాజెక్టులను రూపొందించి మత్స్యకార సామాజిక వర్గానికి ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా మత్స్యకారుల సంక్షేమం కోసం విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి విషయాలలో మెళకువలు గురించి మాధవ్ గారితో సుదీర్ఘంగా చర్చించి మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తానని కొల్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ సెల్ సభ్యులు ఎస్.అప్పలరాజు, సూరాడ రాజు, ఎస్.ధానేశ్వర రావు, ధోని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంఘం మత్స్యకార సెల్ జాతీయ అధ్యక్షునిగా కదిరిరాము



విశాఖపట్నం : జాతీయ బీసీ సంఘం మత్స్యకార సెల్ జాతీయ అధ్యక్షునిగా విశాఖపట్నానికి చెందిన సీనియర్ న్యాయవాది, సంఘ సేవకుడు, మత్స్యకార నాయకుడు కదిరి రాము నియమితులయ్యారు.ఈ మేరకు జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు డేరంగుల ఉదయ్ కిరణ్ నియామక పత్రాన్ని అందజేశారు.కదిరి రాము గత ఐదు సంవత్సరాలుగా జాతీయ బీ.సీ సంఘం ఏపీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షునిగా సేవలందిస్తున్నారు. ఈయన నియామకం పట్ల పలువురు మత్స్యకార నాయకులు, బహుజన నాయకులు, న్యాయవాదులు, రాజకీయ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రెండున్నర దశాబ్దాల న్యాయవాదాన్ని వృత్తిగా చేసుకున్న కదిరి రాము సామాజిక సేవను ప్రవృత్తిగా మలచుకున్నారు. ఏపీ రాష్ట్ర జాలారి కుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగాను, ఏపీ రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గాను, వ్యవస్థాపక సభ్యునిగాను, కోస్తా మత్స్యకార సంక్షేమ సంఘం కోశాధికారిగాను, 'సముద్రం' మత్స్యకార హక్కుల,సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగాను సేవలందిస్తూ, జాతీయ మత్స్యకారుల సంఘం(నాఫ్) విశాఖపట్నం అధ్యక్షునిగా పదేళ్లపాటు సేవలందించడంతో పాటు,రాష్ట్రస్థాయి పలు మత్స్య కార స్వచ్ఛంద సంస్థలకు విస్తృత సేవలందించారు. పూలేసేన వ్యవస్థాపకుని గాను, బీసీ ఐక్య సంఘర్షణ (నారగోని)ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాను సేవలందిస్తూ, పలు రాష్ట్ర బీ సి సంఘాల ప్రతినిధిగా సేవలందించారు. ఐఎస్ఓ, నీతి ఆయోగ్ గుర్తింపు పొందిన హ్యూమన్ రైట్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుని గాను, 'దిశ'సర్వీస్ హైట్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుని గాను సేవలందిస్తు, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం విశాఖపట్నం లీగల్ సెల్ అధ్యక్షునిగా సేవలందించారు. విశాఖపట్నం జీవీఎంసీ లీగల్ ఆఫీసర్ గా సేవలందిం చడంతో పాటు, మూడు దఫాలుగా విశాఖపట్నం బార్ అసోం యేషన్ సభ్యునిగాను, బిజెపి లీగల్ సెల్ కో-కన్వీనర్ గాను సేవలందించి, అడ్వకేట్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకునిగా పలు సేవలు అందిస్తున్నారు. కేడిపిఎమ్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా కొనసాగు తున్నారు. జస్టిస్ టుడే, జాగో, జయహో పత్రికల సంపాదకుని గాను తన సామాజిక దృక్పథాన్ని, దృక్కోణాన్ని సారిస్తున్నారు.

# 65వ వార్డ్ సమస్యలు పరిష్కరించాలని మేయర్ కి వినతి



గాజువాక : జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఇదే ప్రాంతంలోని అలంకార ప్రాయంగా ఉన్న స్విమ్మింగ్ పూల్(ఈత కొలను)ను వినియోగంలోకి తేవాలని మంగళవారం జివీంసినగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు వినతిపత్రం అందజేశారు. 74, 66 వార్డు కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, మహ్మద్ ఇమ్రాన్ లతో కలిసి మేయర్ దృష్టికి సమస్యలను తీసుకు వెళ్లారు. క్రీడాకారుల సౌలభ్యం కోసం నిర్మించిన ఇండోర్ స్టేడియంలో తగినన్ని సౌకర్యాలు లేక క్రీడాకారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇదే ప్రాంతంలో ఈత కొలను అలంకార ప్రాయంగా మిగిలిపోయింది అని దానిని కూడా వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. తమ అభ్యర్థనపై మేయర్ సానుకూలంగా స్పందించారని నరసింహ పాత్రుడు తెలిపారు.

## కాపులుప్పాడ 33/11 కెవి సబ్ స్టేషన్ లో విద్యుత్ పునరుద్ధరణ పనులు



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ పరిధిలో పలు విద్యుత్ సబ్ స్టేషన్ లో సోమవారం అధికారులు పన్నెండు లక్షల రూపాయల వ్యయంతో భీమిలి జోన్ పరిధి కాపులుప్పాడ 33/11 కెవి సబ్ స్టేషన్ ఎల్ వి మరియు ఉప్పాడ 11 కెవి ఫీడర్స్ బ్రేకర్స్ ను పాతవి మార్చి కొత్తవి వేశారు.

ఈ కార్యక్రమంలో డి ఇ పోలాకి శ్రీనివాసరావు ఏ ఈ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## పరివర్తన... నాటకం...

రంగస్థలం ప్రాముఖ్యాన్ని చెబుతూ 1962 లో ప్యారిస్‌లో మొజీన్ కోకటియ్ ఒక వ్యాసం రాశారు. అది విస్తృత చర్చకు దారితీసింది. అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా కళా రంగాల్లో నిష్ణాతులు ఒకరు మార్చి 27 నాడు నాటకరంగ పోకడలు, విశిష్టతలను సోదాహరణగా వివరిస్తూ పత్ర సమర్పణ చేయడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా వివిధ దేశాల రంగస్థల కళాకారులంతా వారి వారి రంగస్థల వేదికలపై ఘనంగా ప్రదర్శనలు, చర్చలు జరుపుతారు. ఏ కళారూపమైనా ఆలోచనతో మొదలై సృజనాత్మకతతో ముగియాలి. అప్పుడే ఆ కళ దేశ భాషలు సంస్కృతి సంప్రదాయాలకు అతీతంగా నిలుస్తుంది. అంతర్జాతీయ సమస్యలను ప్రపంచ దేశాలకు ఏకీకృతంగా చూపించగలుగుతుంది. మూస పద్ధతిలో ప్రదర్శిస్తున్న నాటకాల పోకడలకు కొత్త బీజం వేస్తూ రచయితలు సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకోవాలి. సామాజిక సమస్యలను, మహిళల స్థితిగతులను ఎత్తిచూపి మార్పుకోసం దారులు వేయాలి. మానవ హక్కులను ఎత్తిపట్టాలి. సహజత్వంతో కూడిన సందేశాలతో, సార్వజనీనకంగా ఉన్న రచనలతో సమగ్రంగా చూపించే ప్రయత్నాలు చేయాలి.

నాటకరంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ప్రధానాంశం. నేటి ఆధునిక సౌకర్యాలు, టెక్నాలజీ సాయంతో నాటకాలను ప్రదర్శించడానికి ప్రయోక్తలు టెక్నీషియన్స్ ఎన్నో అధ్యయనాలు చేస్తున్నారు. సంగీతంలోనూ లైటింగ్‌లోనూ పాత్రల ఫ్రీజింగ్ లాంటివి సాంకేతికంగా చొప్పించి వాస్తవికంగా చూపించడానికి కృషి చేస్తున్నారు. మన రాష్ట్రంలోనూ నాటక రంగంలోని అంశాలను కళారూపంగా దృశ్యరూపంగా చూపించటానికి ప్రయత్ని స్తున్నారు. సమస్యలను నాటకంలో సృజనాత్మకతతో ముగించగలిగినప్పుడు కళ దేశ భాషలకు సంస్కృతి సంప్రదాయాలకు అతీతంగా నిలుస్తుంది. నాటక దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న రంగస్థల నిష్ణాతులు తమ అనుభవాలను, కొత్త ప్రయోగా లను, సిద్ధాంత వ్యాసాలను నాటక ప్రియులకు అందిస్తు న్నారు. గతేడాది పాకిస్థాన్‌లోని ప్రముఖ నాటక రచయిత షాహిద్ నదీమ్ విలువైన సందేశాన్ని అందించారు.

సమకాలీన జీవన వైఫల్యాలతో పాటు మనుషుల బతుకు వ్యథలను చూపించగలిగే నాటకమే ప్రజాదరణ పొందుతుంది. అవే సామాజిక ప్రయోజనాన్ని సాధించగలుగుతాయని నాటక రచయిత పీవీ రమణ అంటారు. దీనికితోడు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో యువజన ఉత్సవాలను ఏటా నిర్వహిస్తూ కళాభిమానులను నాటక అభిమానులను ఇతోధికంగా ప్రోత్సహించటం హర్షణీయం.

నాటకం మరింత పరిఢవిల్లడానికి విశ్వవిద్యాలయాలు కృషిచేయాలి. నాటకం దశ- దిశ గురించి చర్చలు, ప్రదర్శనలు నిర్వహించాలి. సమాజ గమనానికి వెలుగు దారులు వేసే నాటకరంగ అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్ద పీట వేయాలి. నాటకరంగంలో కృషిచేస్తున్న వారిని తగు విధంగా ప్రోత్సహించాలి.

## టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటుపై వ్యతిరేకత.. ప్రొద్దుటూరులో ఉద్రిక్తత

ప్రొద్దుటూరు పురపాలక: కడప జిల్లా ప్రొద్దుటూరులో ఉద్రిక్తత నెలకొంది. పట్టణంలో టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటును వ్యతిరేకిస్తూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పురపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. స్థానిక డీఎస్పీ ప్రసాదరావు నేతృత్వంలో పోలీసులు ధర్నాను అడ్డుకునేందుకు యత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, భాజపా నేతలు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ధర్నాను విరమించుకొని టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన ప్రదేశానికి వెళ్లాలని ప్రయత్నించిన భాజపా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో చాలాసేపు తోపులాట జరిగింది.అనంతరం అక్కడే బైఠాయించిన భాజపా నేతలను ఆందోళన విరమించాలని డీఎస్పీ కోరారు. వారు ఒప్పుకోకపోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు నేతలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

## నేటి సమాజంలో హిజ్రాలకు సముచిత స్థానం కల్పించాలి

- హిజ్రాలకు శానిటైజర్లు వితరణ చేసిన కళా హాస్పిటల్ యాజమాన్యం



ద్వారకానగర్ : నేటి సమాజంలో హిజ్రాలకు సముచిత స్థానాన్ని కల్పించాలని కళా హాస్పిటల్ అధినేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి పేర్కొన్నారు. కొవిడ్-19 నేపథ్యంలో నిత్యం బతుకుజీవుడా అంటూ జీవనం సాగిస్తున్న నగరంలోని పలువురు హిజ్రాలకు వారి వారి స్వీయ రక్షణలో భాగంగా వారికి కావలసిన హ్యాండ్ శానిటైజర్లను కళా హాస్పిటల్ యాజమాన్యం తరపున హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి చేతుల మీదగా సూరాడ ఎల్లాజీ కి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మూర్తి మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాల నుండి నగరంలో నివసిస్తున్న పలువురు హిజ్రాలకు ఎటువంటి అనారోగ్యం కలిగినా కళా హాస్పిటల్లో వైద్య సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. స్థానికంగా నివశిస్తున్నా హిజ్రాలకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా వారి సమస్యలను రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మళ్ళా ధనలత పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీల ఆందోళనతోనే కేంద్రం దిగి వచ్చింది

- వైసీపీ మహిళా నేత పేడాడ రమణికుమారి



విశాఖపట్నం : జగన్ మోహన్ రెడ్డి సలహాలు, ఆదేశాలమేరకు ఉభయసభల్లో వైసీపీ ఎంపీలు చేసిన ఆందోళనతో కేంద్రం దిగివచ్చిందని వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. .మీడియా కు విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం మేరకు రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి నాయకత్వంలో ఎంపీలు చేసిన పోరాటం దేశ ప్రజలందరినీ ఆకర్షించిందన్నారు.రాష్ట్రానికి న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు,ప్రత్యేక హోదా,పోలవరం ప్రాజెక్ట్ పై ఎంపీలు చేసిన పోరాటంపై కేంద్రం దిగివచ్చి 45 రోజుల్లో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ప్రధాని సమక్షంలో విజయసాయి రెడ్డి ప్రత్యేక హోదాపై రాజ్యసభలో చేసిన ప్రసంగం రాష్ట్రప్రజలందరినీ ఆకట్టుకుందని ప్రశంసించారు.రాష్ట్రాభివృద్ధికి,సంక్షేమానికి సమన్యాయంచేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తున్న జగన్ మోహన్ రెడ్డి విభజన హామీలపై కేంద్రంతో పోరాడుతున్న తీరుపట్ల రాష్ట్రప్రజలందరూ సంతోషపడుతున్నారన్నారు. రాష్ట్ర ఎంపీల పోరాటంతో ముఖ్యమంత్రికి ఢిల్లీ నుంచి ఆహ్వానం రావడం పై రమణికుమారి ఎంపీల పోరాట స్ఫూర్తిని కొనియాడారు.

## కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



గాజువాక: కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది అందిబోయిన లక్ష్మి తెలిపారు. పిట్ట వాని పాలెం గ్రామంలో నివాసం ఉంటున్న అండి బోయిన సన్యాసిరావు అనే వ్యక్తి కల్లుగీత వృత్తిని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నాడు. కల్లుగీత కి వెళ్తున్న తనని పాము కాటు వేయడంతో ఆసుపత్రిలో చేరి లక్షా 60 వేల రూపాయలు ఖర్చు పెట్టి చికిత్స చేయించుకున్నారు. డాక్టర్ సూచనల మేరకు అతను ఇక మీదట చెట్లు ఎక్కకూడదు ఎక్కినట్లు అయితే మీ కిడ్నీ లు ప్రాబ్లం వస్తుంది చెప్పడంతో ఇప్పుడు కల్లుగీత వృత్తిని చేసుకోలేని పరిస్థితిలో కుటుంబం పోషణ భారంగా జీవిస్తున్నారు. విషయం తెలుసుకున్న యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి వారికి అండగా నిలిచి నిత్యావసరాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చే అవకాశాలు ఉంటే దానిని తీసుకురావటానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తానని అన్నారు. వీరి కుటుంబానికి కుల సంఘాల నాయకులు ఎన్జీవోలు, వారి యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండీ బోయిన అప్పారావు, కల్లుగీత సంఘ ప్రెసిడెంట్ పీత సన్యాసి రావు, పూడి రమణ, కడవల ఈశ్వరరావు, కడవల నాయుడు,అండి బోయిన రాము నాయుడు, సంపంగి అప్పల మూర్తి, కుర్మా అప్పారావు నాగుల అప్పారావు పిట్టలవానిపాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ అల్లిపురం గాంధీ బొమ్మ సెంటర్ లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రాచ పోలమాంబ అమ్మవారి పండగ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దక్షిణ నియోజకవర్గ వైకాపా మాజీ సమన్వయకర్త, కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి డాక్టర్ పైడి కళావతి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మానవ మనుగడకు మొక్కలు చాలా అవసరం

: ఎమ్ ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి : జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా నేడు టెక్కలి మండలం సితాపురం గ్రామంలో మొక్కను నాటి సీతాపురం గ్రామం నుండి మేఘవరం పంచాయతీ జక్కరపేట గ్రామం వరకు దారి పొడుగునా రెండున్నర కిలోమీటర్లు రహదారికి ఇరువైపులా 1000కు పైగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బైక్ మీద ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ,ధ్వమా పి డి హెచ్ కూర్మరావు పరిశీలించడం జరిగింది. అనంతరం టెక్కలి ఆదిత్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి జగనన్న పచ్చతోరణం పై సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్ ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతు నియోజకవర్గం లో గల సర్పంచులు,ఎమ్ పి టీ సి లు వారి వారి గ్రామాలలో అధికంగా మొక్కలు నాటే విధంగా చూడాలని, మొక్కలకు సంబంధించిన సెరికల్చర్, వలారికల్చర్,ఫ్లోరీ కల్చర్,ఫోమలజి, ప్లాంటేషన్ క్రాప్స్, ల్యాండ్స్ స్కిప్ హార్టికల్చర్, ఫోడర్ డెవలప్ మెంట్ కొన్ని రకాల మొక్కలను నాటడం ద్వారా ఆర్థికంగా కూడా మేలుజరుగుతుంది అని అలానే వాటి సంరక్షణపై పూర్తి బాధ్యత ఆ గ్రామ సర్పంచు వహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వామా పి డి హెచ్ .కూర్మరావు ,టెక్కలి డివిజనల్ ఉద్యానవన శాఖ ఏ .డి ప్రసాద్ చంద్రశేఖర్, నాలుగు మండలాల ఎంపీడీవోలు లు, తహశీల్దార్ లు, ఏ పీ ఓ లు, ఈ సి లు,టీ ఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,సర్పంచులు జడ్పీటీసీలు,ఎంపీటీసీలు కార్యకర్తలు నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి : పంచమి రా.తె.4.27; పూర్వాభాద్ర మ.1.30; వ.రా.11.33ల 1.13

బుధవారం 28-07-2021

**మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొం టారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

# కుట్రపూరిత ధోరణి అవలంభిస్తున్న పాలకపక్షం


- జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో జీవోలు మంచి ఎలక్షన్ చేస్తున్నారు

- జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం : జీవియంసి మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ఆవలంబించే విధానాన్ని నిరసిస్తూ జీవియంసి గాంధీ విగ్రహం వద్ద జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షం అనేది చాలా ముఖ్యమైన పాత్ర గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో ప్రతిపక్షం అనేది పోటీ లేకుండా చేయాలని కుట్రపూరితమైన రాజకీయ ధోరణి తో అధికార పార్టీ అవలంబిస్తున్న తీరును మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. వైఎస్ఆర్ సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏకపక్ష ధోరణితో కుట్ర రాజకీయాలు చేస్తోంది. దానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్నాము అని అన్నారు. కార్పొరేషన్లో ఎప్పట్నుండో జోనల్ వ్యవస్థ ఉందని, ఒక్కొక్క జోన్ కు ఒక్కో కమిషనర్ ఉన్నారని, ప్రతిపక్షాలకు భయపడి జోన్ల వారీగా జరిగే ఎలక్షన్ ను జీవోలు మార్చి ఎలక్షన్ జరపడం అప్రజాస్వామికమని తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస రావు ధ్వజమేత్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు గంధం శ్రీనివాసరావు, గాడు చిన్న కుమారి లక్ష్మి, పల్లా శ్రీనివాసరావు,గంట అప్పలకొండ.మొల్లి హేమలత,పిల్ల మంగమ్మ.మద్దిలరామలక్ష్మి.గొల్లగాని మంగ వేణి. నొల్లినూకరత్నం, ముక్క శ్రావణి, గొల్ల గాని వీర రావు, గోడి విజయలక్ష్మి.సరగడం రాజశేఖర్ గల్లాచిన్న,పులి లక్ష్మి బాయ్. రౌతు శ్రీనివాసరావు. మాదం శెట్టి చిన్న తల్లి. బొండాడ జగన్ జగన్నాథం,బొమ్మిడి రమణ.మొల్లి ముత్యాలు,దాడి వెంకట రమేష్. బల్లా శ్రీను, రాపేటి కన్నా.పి వి వరాహ నరసింహ, పార్టీ నాయకులు.మదంశెట్టి నీల బాబు.గోడి నరసింహ చారి. పిల్ల వెంకట్రావు, గోలగాని పోలరావు,తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మసిపోగు సుబ్బయ్యకు ఘన సన్మానం



విశాఖపట్నం : కర్నూలు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మసిపోగు సుబ్బయ్యని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైపా అరుణ్ కుమార్ విశాఖపట్నం లోని ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం జిల్లా ఎస్సీ, ఎస్టీ, న్యాయవాదుల అధ్యక్షుడు వాగుపల్లి చిన్నారావు, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ గుడుపల్లి సుబ్బారావు, ఐఎం.అహ్మద్, గురుపల్లి బోసుబాబు, పైలా శ్రీనివాసరావు, జల్లూరి చిన రామకృష్ణ, పిల్లి శ్యాం బాబు తదితరులు పాల్గొని అభినందించారు.

## డా.వి.వి.రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి ఆలయమునకు రూ.40.000/- చందా సమర్పణ



విశాఖపట్నం : 29వ వార్డు శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ అధినేత డా.వాకాడ వెంకటేశ్వరరావు దంపతులు డా.వి.వి. రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో 29వ వార్డు వెంకటపతిరాజు నగర్ లో నిర్మిస్తున్న శ్రీ దుర్గా దేవి ఆలయమునకు 40.000/- చందా 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ & రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్ చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు ఇవ్వటం జరిగింది. ఈ కార్య క్రమంలో బెవర మహేష్ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ, ఆరు గురు రాజు కుమార్ సీనియర్ వైస్సార్సీపీ నాయకులు, సింగంపల్లి తాతారావు, సింగంపల్లి దుర్గ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చి వేయించిన ఎస్సై రామకృష్ణ



రోడ్డుకు మరమ్మత్తులు చేయిస్తున్న ఎస్సై

మాకవరపాలెం : మాకవర పాలెం మండలం కొండల అగ్రహారం గ్రామం ఇమ్మాను యేల్ ఆసుపత్రి వద్ద రహదారి అధ్వానంగా ఉండడం వలన వాహన దారుల ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని గమనించిన మాకవరపాలెం ఎస్సై రామకృష్ణా రావు తన సొంత ఖర్చుతో రోడ్డు పైన ఉన్న గతుకులను పూడ్చి వేయించారు. దీంతో పలువురు ఎస్సైను అభినందించారు.

## లంకెలపాలెంలో అమ్మాయి అదృశ్యం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సురేష్



పరవాడ : జివిఎమ్ సి 79వ వార్డుపరిధిలో గల లంకెల పాలెంలో ఒకఅమ్మాయి అదృశ్యంపై పరవాడ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. దీనికీ సంబందించి పరవాడ స్టేషన్ రైటర్ తెలిపిన వివరాలు ప్రకారము లంకెలపాలెం ఐఒసి పెట్రోల్ బొంక్ ప్రక్కన చాకు కమలక్ష్మి టిఫిన్ షాపు నడుపుతూ జీవినం సాగిస్తున్నారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె మౌనిక ఈమె గాయిత్రి కాలేజిలో ఇంటర్ మొదటి సంవత్సరము చదువుతున్నది. కరోనా కారణంగా ఇంటిదగ్గర ఉండి అన్ లైన్ క్లాస్ లో పాల్గొంటుంది..ఈనెల 26వతేథిన యధావిధంగా పెద్దకుమార్తె అయన మోనికను ఇంటిదగ్గర ఉంచి చిన్న కుమార్తె మరియు తల్లి టిఫిన్ షాపుకు వెళ్ళిమరల మద్యహ్నాం తిరిగీ ఇంటికీ వచ్చేసరికీ మౌనిక కనబడుటలేదు. ఈ సంఘటనపై పరవాడ ఎస్ఐ సిరపురపు సురేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాస్టర్లకు నిత్యావసర సరుకులు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యములో తగరపువలస ఎల్ ఎం చర్చ్ లో నెల వారి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో

లాజరస్ సంగస్తుల సహకారముతో 30 మంది పాస్టర్ లకు 20 రకాల నిత్యావసర సరకులు అధ్యక్షులు డా.డి.జే.మోహన్ కుమార్ అందించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ సంతోష్ పాల్ పాస్టర్ పి ఎస్ ప్రసాద్ సుధాకర్ బర్నబస్ చంద్ర మోహన్, పాస్టర్లు శ్యామ్ తిమోతి జాన్ పాల్ జాషువా డా సుగునారావు జాషువా లక్ష్మి ప్రసంతకుమార్ గ్రేసమ్మ ఫాని జేమ్స్ విలియమ్స్ ఎల్ ఎం చర్చ్ కాపరి ఫెలోషిప్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు ఏఎన్ఎం, ఆశాలకు ప్రశంసా పత్రాలు

కాకినాడ : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూన్ 27 నుంచి జూలై 24 వరకూ కుటుంబ నియంత్రణ మాసోత్సవాలలో భాగంగా ఉత్తమ పనితీరును కనబరిచిన వైద్యులకు, ఏఎన్ఎం,ఆశా వర్కర్లకు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్లు కీర్తి చేకూరి (అభివృద్ధి),ఏ.భార్గవ్ తేజ(గృహనిర్మాణం)లతో కలిసి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా.జి.లక్ష్మీ శ ప్రశంస పత్రాలు,చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జూలై11న ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని ప్రజలందరూ జనాభా నియంత్రణ పాటించే విధంగా జిల్లాలో అన్ని పీహెచ్సీలలో అవగాహన, చైతన్య సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్సా పద్ధతులపైన అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణ రావు



విశాఖపట్నం : జివియంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు, గౌరవ రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పిలుపు మేరకు వైసీపీ కార్పొరేటర్లు తో పాటు తన ఓటు హక్కును వినియోగించుకున్న 29వ వార్డ్ కార్పొరేటర్ ఉరికిటి నారాయణరావు.



**జివియంసి 4వజోన్ 33 వార్డ్ లో వాక్సిన్ స్పెషల్ డ్రైవ్ లో భాగం గా డబ్బేరు లక్ష్మి అనే 85 సంవత్సరం ల వృద్ధురాలికి వయో భారం వలన ఇంటికి పరిమితం అయ్యి ఉండగా జీవీఎంసీ కరోనా నివారణకు చేస్తున్న వాక్సిన్ ను వార్డ్ లో సెక్రటరీ లు పి వి కిరణ్ కుమార్, జాన్, అమృత దీప్తి వాలంటీర్ లు యామిని, నవీన్, చిల్లా చైతన్య తెలుసుకొని ఏఎన్ఎం త్రివేణి తో వాక్సిన్ వేశారు వృద్దురాలు జగన్ మోహన్‌రెడ్డికి జీవీఎంసీ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.**

## నాటుసారా స్థావరాలపై పోలీసులు దాడులు



అచ్యుతాపురం : మండలంలో ఖాజీపాలెం శివారులో నాటుసారా తయారుచేస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ ఉపేంద్ర తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 300 లీటర్ల బెల్లం పులుపును స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి, 5 లీటర్ల నాటుసారాను సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు.ఈ దాడులలో ఖాజీపాలెంనకు చెందిన గుణ తాతబాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు.

## జులై 29న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ధర్నా

కొయ్యూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఉపాధ్యాయ, విద్యారంగంలో అపరిశ్కృత సమస్యలపై తాలుకా కేంద్రాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని కొయ్యూరు, గొలుగొండ ఏపిటిఎఫ్ ప్రధాన బాధ్యులు రేముల నాగేశ్వరరావు, ఎస్.చైతన్యబాబు, ఎస్.దిలీప్‌కుమార్, చింతల నరసింహమూర్తి, పివి.రమణ, బ్రహ్మాజిలు తెలిపారు. ఆయా తాలుకా కేంద్రాల్లో జరుగుతున్న ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్, టైరు బళ్లు స్వాధీనం



పట్టుబడ్డ ఇసుక బళ్లు

మాకవరపాలెం : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను, రెండు టైరుబళ్లను స్వాదీనం చేసుకున్నామని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణ తెలిపారు. తూటిపాల గ్రామంలో ఒక ట్రాక్టర్‌ను, నారపురెడ్డిపాలెం గ్రామంలో రెండు టైరుబళ్లను స్వాదీనం చేసుకున్నామన్నారు. మండలంలోని సర్పానది తదితర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని, దీనిపై దృష్టి సారించామన్నారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తత అవసరం

### పరవాడ వైద్యాధికారి డాక్టర్ రంజీత్



పరవాడ : గ్రామాల్లో ప్రబలే సిజనల్ వ్యాధు లతో పాటు సాధారణ జ్వరాలు, మలే రియా, డెంగ్యూ వంటి వాటి వలన ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి అని పరవాడ వైద్యాధి కారి డాక్టర్ రంజిత్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మంగళ వారము విజయ భాను ప్రతి నిథితో మాట్లాడుతూ గ్రామాల్లో వర్షలు కురస్తుం డటంతో పాటు వాతావరణంలో వేడిమి తగ్గి చల్లబడటముతో సీజనల్ వ్యాదులు సోకే అవకాశము ఉన్నట్లు అయన తెలిపారు. చిన్న పాటి జ్వరం, జలుబు చేసిన నిర్లక్ష్యము చేయ కుండా తక్షణమే గ్రామాల్లో ఉన్న వైద్యసిబ్బందిని సంప్రదించాలాని కోరారు. ఇతర ప్రాంతాలుకు మకాం కూలి ప్రాంతాలుకు వెళ్ళి వచ్చిన వారు ఈ జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. స్థానిక అధికారులు తరుచూ గ్రామాల్లో పారిశుద్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోని,బ్లీచింగ్ చల్లించాలిఅని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## రేషన్ బియ్యం కొనుగోలు చేసినా, అమ్మిన కఠిన చర్యలు

### గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటేశ్వరరావు

గొలుగొండ : అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, అమ్మకాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని గొలుగొండ తహశీల్దార్ వెంకటేశ్వరావు హెచ్చరించారు. మంగళవారం గొలుగొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో గొలుగొండ, కేడిపేట ఎస్సైలు, సివిల్ సప్లై అధికారి, పలువురు బియ్యం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నారన్నారు. వాటిని ఎవరూ అమ్మకాలు నిర్వహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎస్సై ధనుంజయ్ నాయుడు, కేడిపేట ఎస్సై సూర్యనారాయణ, గొలుగొండ మండలంలో బియ్యం కొనుగోలు వ్యాపారులు పాల్గొన్నారు.

## అప్పన్న ను దర్శించుకున్న *బీజేపీ నాయకుడు రామకోటయ్య*



సింహాచలం : శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామి వారిని మంగళవారం నాడు బీజేపీ నేత, ఎంఎస్ఎంఈ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ రామ కోటయ్య దర్శించుకున్నారు. సింహగిరి కి చేరు కున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలుకగా స్వామి దర్శనం అనంతరం వీరికి వై ధికులు వేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నారాలోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రొంగలి



పరవాడ : తెలుగుదేశము పార్టి జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కుమారుడు తెలుగుదేశముపార్టి ప్రధాన కార్యదర్శి అయిన నారాలోకేష్ ను మంగళ వారము రాజమండ్రి ఎయిర్ పోర్టులో అనకాపల్లి పార్లమెంటరీ టిఎన్ టియుసి అద్యక్షులు రొంగళిగోపాలకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించారు.

అనంతరము లోకేష్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన వాళ్ళకి పార్టిలో మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. అధికార పార్టినాయకులు ఒత్తిళ్ళుకు ఎవరు లొంగరాదు అన్నారు. కార్యకర్తకు ఎటువంటి కష్టం వచ్చినా తెలుగుదేశంపార్టి అండగా ఉంటుందిఅనీ భరోసా ఇచ్చారు.

## - రూ.200 కోట్ల వ్యయంతో భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ లపై ఫ్లై ఓవర్ల నిర్మాణం

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : రూ.200 కోట్ల వ్యయంతో విజయవాడ - భీమవరం, గుడివాడ - మచిలీపట్నం రైల్వే ట్రాక్ లపై ఫ్లైఓవర్లను నిర్మిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ ల దగ్గర నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. ఎన్నో ఏళ్ళుగా రెండు ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం ఎంపీగా వల్లభనేని బాలశౌరి బాధ్యతలు చేపట్టిన వెంటనే గుడివాడలో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బడ్జెట్ లో నిధులు మంజూరయ్యేలా కృషి చేశారన్నారు. దీనిలో భాగంగా లెవల్ క్రాసింగ్ గేట్ -52 విజయవాడ - భీమవరం రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.125 కోట్లు, లెవల్ క్రాసింగ్ గేట్ -3 గుడివాడ - మచిలీపట్నం రైల్వే ట్రాక్ పై మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ. 75 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ రెండు ఫ్లైఓవర్లకు సంబంధించిన డిజైన్లను తయారు చేసి నేషనల్ హైవే అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. బైపాస్ రోడ్లు ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు రావని చెప్పారు. గుడివాడలో ఫ్లై ఓవర్లు నిర్మించే ప్రాంతంలో బైపాస్ రోడ్లు ఉండడం వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ ల దగ్గర ఎన్నో ఏళ్ళుగా గుడివాడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను బందరు ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.

# విశాఖ జిల్లాలో రెండో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలి

## - సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : విశాఖ జిల్లాలోని మండలాలు, పిల్లలు, నిరుపేద, గిరిజన, గిరిజనేతర ఇతర బడుగు బలహీన వర్గాల పిల్లల దామాషాను అనుసరించి రెండో నవోదయ పాఠశాలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం అన్నారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను ప్రోత్సహించేందుకు 1986 వ సంవత్సరంలో నవోదయ పాఠశాలలు దేశ వ్యాప్తంగా తమిళ నాడు రాష్ట్రం మినహా మిగతా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేశారని అన్నారు. పెరుగుతున్న దేశ,రాష్ట్ర,జిల్లాల్లో జనాభా,పిల్లలు సంఖ్యను పరిగణలోకి తీసుకొని ప్రతీ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో కొత్త పాఠశాలలు ఏర్పాటు డిమాండ్ ను సీఆర్పీఎఫ్ తెరపైకి తీసుకొచ్చిందని అన్నారు, ప్రస్తుత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు గతంలో కేంద్ర మంత్రిగా విశాఖ పర్యటనకు వచ్చినపుడు ఆయన దృష్టికి లేఖ ద్వారా తాము ఈ ప్రతిపాదన తీసుకొచ్చామని అన్నారు ఆయన కూడా అప్పట్లో విశాఖ జిల్లాలో రెండో పాఠశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ పరంగా సహకారమందిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. గత మూడేళ్లుగా రెండో పాఠశాల నర్సీపట్నంలో గానీ అటవీ ప్రాంతమైన పాడేరులో గానీ ఏర్పాటు దిశగా వార్తలు వచ్చాయి గానీ చర్యలు తీసుకుంటున్న దాఖలాలైతే లేవని అన్నారు. పిల్లల దామాషా అనుసరించి విశాఖ జిల్లాతో పాటు రాష్ట్రంలోని మిగతా జిల్లాల్లో కూడా రెండో నవోదయ పాఠశాల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు,ఇదే అంశంపై ప్రధానమంత్రి,కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి,ఉన్నతాధికారుల దృష్టికి లేఖల రూపంలో తీసుకెళ్లినట్లు సీతారాం చెప్పారు.

## మహిళా విభాగం- వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్సు మరియు ఇండస్ట్రీ వారిచే ప్రగతి శిక్షణ కార్యక్రమం

విశాఖపట్నం : గత సంవత్సరం మార్చి 2020 నుండి, కోవిడ్ వ్యాప్తిని నియంత్రించే చర్యలలో భాగంగా భారతదేశం మొదటి లాక్డౌన్ ప్రారంభించినప్పటి నుండి, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండి సంపాదించే సభ్యుల ప్రాణనష్టం వలన చాలా కుటుంబాలలోజీవనోపాధి లేక అనేక కుటుంబాలు ఆర్థిక సమస్యలతో బాధలు పడ్డాయి. తరువాతి లాక్డౌన్లు మరియు కోవిడ్ యొక్క ప్రబలమైన వ్యాప్తి సామాజిక దూరం పాటించడం వంటి వాటిని అమలు చేయడం వలన చాలా కుటుంబాలపై ఒత్తిడి పడింది. వీటిని తట్టుకుని మహిళలు స్థిరమైన ఆదాయాన్ని పొందగల సామర్థ్యాన్ని మరింత పెంచి, వైజాగపటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యొక్క ఉమెన్స్ వింగ్ కొన్ని కుటుంబాలకు స్వయంఉపాధి సాధన కోసం ఎక్కువ అవకాశాలను కల్పించడం ద్వారా బాధిత కుటుంబాలకు సహాయం చేయాలని నిర్ణయించుకుంది, ముఖ్యంగా నష్టం జరిగిన కుటుంబాలలోని వారు కోల్పోయిన వారి ఆదాయాలను భర్తీ చేయడానికి మరియు వారు స్వయం సమృద్ధి సాధించడానికి మహిళలకు అండగా వైజాగపటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగం బాలికలు మరియు మహిళలకు మెరుగైన ఉపాధి కోసం నైపుణ్యాలను సమకూర్చడానికి మరియు మహిళా సాధికారత చేపట్టడానికి మరియు వారిని ప్రోత్సహిం చడానికి వరుసగా వృత్తి శిక్షణా శిబిరాలను నిర్వహించాలని యోచిస్తోంది. శిక్షణా కార్యక్రమానికి సంభందించి వివిధ రంగాల లోని నిపుణులు ఈ శిక్షణ నిర్వహిస్తారు. ఈ శిబిరంలో 80% హాజరు అయిన వారం దరికి శిక్షణా కార్యక్రమం పూర్తయిన అనంతరం ధృవీకరణ పత్రాలను ప్రధానం చేస్తుంది.

ఈ క్రింది విభాగాలలో మహిళలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

1. బేకింగ్ మరియు చాక్లెట్ తయారీ, 2. రిసెప్షనిస్ట్ / అతిథి సంబంధాల శిక్షణ, 3. బ్యూటీషియన్ సేవలు, 4. కొవ్వొత్తి తయారీ మరియు పేపర్ బ్యాగ్ తయారీ, 5. కంప్యూటర్ బేసిక్స్, 6. వ్యాపారం లోని మెళుకువులు, 7. ఈవెంట్ అలంకరణ, గార్లాండ్ తయారీ మరియు బహుమతులు తయారీ విధానం, 8. టైలరింగ్, 9.బ్లాక్ ప్రింటింగ్ మోదలగు వాటిలో శిక్షణ తరగతులు 16 ఆగస్టు 2021 సోమవారం నుండి ప్రారంభమవుతాయి. ప్రతి కోర్సు 4 వారాల వ్యవధిలో ఉంటుంది. వారానికి తరగతులు 2 రోజుల నుండి వారానికి 5 రోజుల వరకు వ్యక్తిగత కోర్సుపై ఆధారపడి ఉంటుంది. ప్రతి రోజు తరగతులు 2 గంటలు ఉంటాయి.ఈ తరగతులో ప్రయోజనం పొందడానికి ఎక్కువ మంది మహిళలను ప్రోత్సహించడానికి, అన్ని కోర్సులకు విద్యార్థి చెల్లించాల్సిన కోర్సు రుసుము రూ.100/- నుండి రూ?250/-రూపాయల మధ్య మాత్రమే నిర్ణయించబడింది. టైలరింగ్ కోర్సు ఫీజు ఒక్కో విద్యార్థికి రూ?1000/- రూపాయలు మాత్రమే.

## బ్రాండిక్స్ ను సందర్శించిన శ్రీ లంక డిప్యూటీ హై కమిషనర్ వెంకటేశ్వరన్



అచ్యుతాపురం : సెజ్ లో గల బ్రాండిక్స్ పరిశ్రమను మంగళవారం శ్రీ లంక డిప్యూటి హై కమీషనర్ డాక్టర్ డి వెంకటేశ్వరన్ సందర్శిం చారు. ఈ సందర్భంగా హై కమీషనర్ వెంకటేశ్వరన్ బ్రాండిక్స్ లో ఉన్న అన్ని పరిశ్రమల గురించి ఆరా తీసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ భారత బాగస్వామి దొర స్వామి, బ్రాండిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తానం జెడ్పీ, ప్రాథమిక పాఠశాలల్లో

# నాడు- నేడు పనుల పరిశీలన

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ హాజరు



పరవాడ : పరవాడ మండలం తాణాం పంచాయతీ లో ఉన్న ప్రైమరీ స్కూల్, హై స్కూల్, రెసిడెన్షియల్ స్కూల్ లో నాడు-నేడు అభివృద్ధి పనులను పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ పరిశీలించారు. ఈ యొక్క సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా పెందుర్తి నియోజకవర్గంలో ఫస్ట్ ఫేస్ లో 17 కోట్ల 35 లక్షల రూపాయలు మొదటి విడత గా కేటాయించడం జరిగింది అన్నారు. అదే విదంగా పరవాడ మండలం లో 5 కోట్ల 91 లక్షల రూపాయలు మొదటి విడత గా కేటాయించడం జరిగింది అన్నారు.తానం పంచాయతీ లో ఉన్నటి వంటి స్కూల్స్ కి సుమారు 1 కోటి 28 లక్షల రూపాయలు నాడు-నేడు అభివృద్ధి పనులు కు కేటాయించడం జరిగింది అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నాడునేడు పనుల కోసం ఇప్పటికే రివాల్వింగ్ ఫండ్ విడుదలైందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతులు, తాగునీరు, విద్యుత్ సదుపాయం, అర్ ఒ ప్లాంట్, మేజరు- మైనరు మరమ్ముతులు చేపడుతున్నట్లు చెప్పారు. ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు, ఆంగ్ల ప్రయోగశాల, రంగులు తదితరాలన్నింటినీ ప్రభుత్వమే అన్ని పాఠశాలకు పంపుతుందని తెలిపారు. నాడునేడు పనుల్లో నియోజకవర్గంలో సంతృప్తికరస్థాయిలో పురోగతి ఉందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతా రామయ్య, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ - గొర్లి అమ్మలు గోపి, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, మండల పార్టీ అధ్యక్షులు బొంది అచ్చిబాబు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, కలపాక సర్పంచ్ బోండా కనకారావు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, ఎంపీటీసీ అభ్యర్థులు - బంధం నగేష్, నంద వరపు శ్రీను, బూస అప్పలరాజు,ఆర్జిల్లి దేవి రవి, బండారు కృష్ణ బాబు, డెక్క నూకరాజు, పిఎసియస్ అధ్యక్షులు బురద రాజు, డైరెక్టర్ లు మడక సూరిబాబు,చీపురుపల్లి సుందర్ రావు, పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు,వాడచీపురుపల్లీ వైసిపీ కన్వీనర్ కూంద్రపు తాతజీ, పైల సత్యనారాయణ (బొబ్బిలి), బొద్దపు చిన్నారావు, యలమర్తి బుజ్జి, ప్రభుత్వ అధికారులు పరవాడ ఎమ్ పిడిఒ హేమ సుందరరావు, పరవాడ ఇఏఅర్ డి పద్మజ, ఎమ్ ఇ ఒసునీత, అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, పిఅర్ ఎఇగండి రామారావు,ఎపిఒ భాగ్యలత, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నారు.



# సెల్‌ఫోన్ లకై మోకాళ్ళ పై అంగన్వాడీలు

### - వైఎస్సార్ యస్‌పి యాప్ లో ఆప్సన్, వెర్షన్ లపై ఆందోళన
### - సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన, ఆర్డిఓ అనిత కి వినతి



సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళ పై అంగన్వాడీలు

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : తమకు ఐసీడీఎస్ డిపార్ట్మెంట్ ఇచ్చిన సెల్ ఫోన్ లు తక్షణమే మార్చాలంటూ అంగన్వాడీ కార్యకర్తలు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్ళు వేసి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలంతా ముందుగా సిడిపిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, సీడీపీఓ జివి రమణికి సెక్టార్ వారీగా వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం వారంతా ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరు కున్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన సెల్ఫోన్లు ఏడాది కాలంగా పని చేయలేదని నినాదాలు చేశారు. డివైజర్లు తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ యాప్ లో ఆప్షన్స్ ఇవ్వక పోవడం వలన లబ్ధిదారులు నమోదు గందర గోళంగా తయారైంది అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు అంతా అనా రోగ్యానికి గురవుతున్నా రన్నారు. యాప్లో వెర్షన్లు ఎప్పటికప్పుడు మార్చటం మానుకోవాలన్నారు. నమోదు చేసిన డేటా మా ప్రమే యం లేకుండా మాయమవుతుండడం దారుణ మైన విషయం అని అన్నారు. మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడు తున్నామన్నారు. మిగతా సమ స్యలు అధికంగా ఉన్నా, సత్వరమే ఫోన్లు,యాప్ సమస్యలు పరి ష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇంచార్జీ ఆర్డీవో అనితకు వినతిపత్రాన్ని సమర్పిం చారు. తమ గోడును వెళ్లబోసుకున్నారు.

జిల్లా కలెక్టరుకు నివేదిక పంపించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు యమ్.ఏ.రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు నవర మణి, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలనర్స,రొంగల సత్య, పులగోరు వరలక్ష్మి, నర్సీపట్నం ప్రాజెక్ట్ కార్యదర్శి జి ఆశా జ్యోతి, గొలుగొండ, రోలుగుంట, నర్సీపట్నం మండలాల నుండి అధిక సంఖ్యలో.. అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.




ఐసీడీఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా చేస్తున్న ( ఏఐటీయూసీ) సంఘం సభ్యులు

# పొలంబడి కార్యక్రమాలు తప్పగా నిర్వహించాలి




దేవరాపల్లి : గ్రామాలల్లో పొలంబడి కార్యక్రమాలను తప్ప గా నిర్వహించాలని చోడవరం సహాయ వ్యవసాయ సంచాలకులు వి. రవీంద్రనాథ్ అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం దేవరాపల్లి కె.కోటపాడు మండలాలకు చెందిన వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామాలలో పొలం బడి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రతి వి ఏ ఏ లు విధిగా చర్యలు చేపట్టాలన్నారు, దీని కోసం రైతుల జాబితాను సిద్ధం చేయాలని, పంట నమోదుతో పాటు వాటి ఉపయోగాలు గురించి రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు.

ఖరీఫ్ సీజన్లో రైతులకు సహాయ సహకారాలు అందించేందుకు ప్రతి వీఏఏ లు అందుబాటులో ఉండాలన్నారు. ఈ సీజన్లో విత్తనాలు కావలసిన రైతులు వెంటనే సొమ్మును ప్రభుత్వానికి చెల్లించాలని కోరారు. ఎరువులను ప్రతి రైతు భరోసా కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ఎంవిఎస్ చలం, కె.కోటపాడు ఏవో పి.ఆదినారాయణ, ఏఈవోలు కిరణ్, లైలా, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# 2వవార్డు బీజేపి కార్యవర్గ సమావేశం



భీమునిపట్నం : భారతీయ జనతా పార్టీ 2 డివిజన్ కార్యవర్గ సమావేశం తగరపువలస యూనియన్ బ్యాంకు సమీపంలో డివిజన్ ప్రెసిడెంట్ శీరపు. రామలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు శీరపు. గోవిందరావు నివాసం వద్ద నిర్వహించారు .సమావేశం లో. ముందు గా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, భరతమాత, పండిత్ దీన్ దయాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు . అనంతరం కోవిడ్ - 2 లో స్వర్గస్తులైన కార్యకర్తలకు వారి ఆత్మ శాంతి కొరకు 2 నిముషాలు మౌనం పాటించారు. అనంతరం కోఆర్డినేటర్ రామానాయుడు మాట్లాడుతూ ఉచిత వాక్సిన్, ఉచిత రేషన్, తదితర ఎన్నో ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నాయని పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్థానిక సమస్యలపై పోరాటం చేయాలనీ పార్టీ ని మరింత బలోపేతం చేయటానికి అందరూ కృషి చేయాలన్నారు. సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు మాట్లాడుతూ బీజేపీ నాయకులు, కార్య కర్తలు నిరంతరం సైనికుల వలె పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. డివిజన్ ఇంచార్జి వాసుపల్లి. శ్రీహరి మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులందరు కలిసి మెలిసి పనిచేయాలని అప్పుడే మన భారతీయ జనతా పార్టీ ప్రజల హృదయాల్లో నాటుకుపోతుందని చెప్పు కొత్తగా నియమితులు ఐన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం 1965-1971మధ్య భారతదేశం పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో జరిగిన యుద్ధంలో పాల్గొన్న భారత సైనికదళం లో పనిచేసినటువంటి శీరపు. రాజారావు (మాజీ ఆర్మీ) కి కండువా వేసి పూలమాలతో సత్కరించి ఈ కార్యక్రమం లో 2డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేఖ. కరుణ రావు , కురుమెళ్ల కవిత,వైస్ ప్రెసిడెంట్ లు శీరపు గోవిందరావు కుమారి పెదగాఢ విజయ, సెక్రటరీ కురుమెళ్ల వెంకటేశ్వర రావు , రిక్క మంగవేణి, గుజ్జు. నర్సుబాయ్ మహిళా మోర్చా రేఖ రేణుక ,కోశాధికారి సిరిగుడి సునీత తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్.అబ్దుల్ కలాం : డా.చప్పిడి వెంకటేశ్వరరావు



కాకినాడ : దేశం ఎప్పటికీ గర్వించదగ్గ వ్యక్తి డా.కలాంఅని,భారతదేశానికి ఘన కీర్తిని తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి పద్మభూషన్, పద్మవిభూషణ్, భారతరత్న అవార్డులు గ్రహీత అయినటువంటి భారత 11వ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం చిరస్మరణీయలని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ కోశాధికారి అలై.డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు,తల్లితండ్రులు పిల్లలందరికి అబ్దుల్ కలాం జీవితచరిత్ర తెలియజేయాలనీ,అయన జీవితం నుంచి కొన్ని విషయాలు నేర్చుకున్నా పిల్లలు మంచి భావాలు ఉన్న వ్యక్తులుగా మారతారని మిసైల్ మేన్,నిరాడంబర జీవి అయినటువంటి డా.కలాం దేశానికి ఒక శక్తి అని చెప్పారు

# పాఠశాలల నాడు-నేడు పై కథనం

## - కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ - విద్యార్థులలో ఆనందం





పాడేరు : గిరిజన విద్యార్థుల్లో ఆనందం విశాఖ ఏజెన్సీలో గిరిజన బాలుర బాలికల పాఠశాలలలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు రూపురేఖలు మారాయి . ఏజెన్సీలో పాఠశాలల ఆధునీకరణ తో రూపురేఖలు పూర్తిగా మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు పూర్తిగా మారుస్తూ నిర్ణీతమైన చర్యలు చేపట్టారు. నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా ఏజెన్సీలోని 11 మండ లాల్లో గిరిజన బాలుర బాలికల 367 పాఠశాల భవనాలు ఆధునీకరణ నిమిత్తము ముఖ్యంగా మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి, ప్రహరీ గోడలు మొదలగు నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఏజెన్సీలోని పాఠశాలల ఆధునీ కరణ మొత్తం ఖర్చు 104 కోట్లు. విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల పట్ల ముందుగా ఆకర్షణ కలిగేటట్లు పాఠశాలల ఆధునీకరణ చేపట్టారు.తరువాత అమ్మ వడి ద్వారా వచ్చే లబ్ది గురించి తమ పిల్లలను ప్రతీరోజూ పాఠశాలలకు పంపిస్తారని ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి గారు తీసుకుని మొదటిగా అమ్మ ఒడి కార్యక్రమం ప్రవేశ పెట్టారు. విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, ప్రతి విద్యార్థికి స్కూల్ డ్రెస్సులు, బూట్లు పుస్తకాలు , స్కూల్ బ్యాగులను ఇవ్వడం వల్ల ప్రభుత్వ పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు ఇష్టపడతారని పాఠశాలల ఆధునీకరణ వల్ల విద్యార్దులకు పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా ఉండాలని అప్పుడే విద్యార్థులకు పాఠశాల లకు వస్తారని తద్వారా చదువు మీద కూడా శ్రద్ధ కలుగుతుందని ముఖ్యమంత్రి గారి వుద్దేశం.ఈ విధంగ అందరికీ విద్య ఆశయం నెరవేరుతుంది అని అందరికీ విద్య అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి గారి ముఖ్య ఉద్దేశం.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నాడు- నేడు కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని ముఖ్య మంత్రి ఉద్దేశం. ఇటీవల ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణగారు జి.మాడుగుల మండలం గొడుగు మామిడి ప్రాథమిక పాఠశాల వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి ప్రధాన ఉపాధ్యాయురాలు జయంతి ని ప్రశంసించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ఏజెన్సీలో మిగతా పాఠశాలలు నాడు-నేడు పనులు పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారి తెలిపారు.

# ప్రధాని మోదీతో సమావేశమైన దీదీ



దిల్లీ: హస్తిన పర్యటనలో ఉన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిశారు. ఈ సాయంత్రం ప్రధాని నివాసానికి వెళ్లిన ఆమె.. మోదీతో సమావేశ మయ్యారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం తర్వాత దీదీ.. ప్రధాని మోదీతో భేటీ అవడం ఇదే తొలిసారి. దాదాపు 40 నిమిషాల పాటు వీరిద్దరూ సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కరోనా పరిస్థితులపై ప్రధానితో చర్చించినట్లు తెలిపారు. ''ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మా రాష్ట్రానికి కరోనా వ్యాక్సిన్లు, ఔషధాలు తక్కువగా అందాయి. జనాభాను దృష్టిలో పెట్టుకుని మాకు మరిన్ని టీకాలు ఇవ్వాలని ప్రధానిని కోరా'' అని ఆమె తెలిపారు. అంతేగాక, రాష్ట్రానికి అందాల్సిన వరద సాయం, ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా చర్చించినట్లు ఆమె వెల్లడించారు. దేశంలోని ప్రతిపక్షాలు వాటంతట అవే ఐక్యతను సంతరించుకుంటాయని మమతా బెనర్జీ అన్నారు. విపక్ష కూటమికి సారథ్యం వహిస్తారా? అని విలేకర్లు అడగ్గా.. ప్రతిపక్షాలను దేశమే ఐక్యంగా ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. పార్లమెంట్‌ను కుదిపేస్తున్న పెగాసస్ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలన్నారు. అంతకుముందు కాంగ్రెస్ సీనియర్ నేతలు కమల్‌నాథ్, ఆనంద్ శర్మలతో మమత భేటీ అయ్యారు. బుధవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీలతో భేటీ అవుతారు. అటు ఎన్సీపీ అధినేత శరద్ పవార్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌లతోనూ దీదీ సమావేశం కానున్నట్లు సమాచారం. ఐదు రోజుల పర్యటన నిమిత్తం మమత సోమవారం దిల్లీ చేరుకున్నారు. విపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి 2024 లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను బలంగా ఢీకొట్టాలన్నది ఆమె వ్యూహంగా తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున విపక్ష నేతలంతా దిల్లీలోనే ఉన్నారు. ఈ అంశంపై వారితో చర్చించేందుకు వీలుగా తృణమూల్ అధ్యక్షురాలు దిల్లీలో పర్యటిస్తున్నారు.

# ఉత్తరం తరపున స్టాండింగ్ కమిటీ సభ్యులతో కె.కె రాజు

## ఉత్తర నియోజకవర్గం నుండి స్టాండింగ్ కమిటీ మెంబర్లుగా వి.ప్రసాద్, శశికళ గెలుపొందడం అభినందనీయం



సీతమ్మధార : మంగళవారం జీవీఎంసీలో జరిగిన స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎన్నికలలో విజయం సాధించన సభ్యులతో రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అందరూ ఐక్యతతో ఓటు వేసి స్టాండింగ్ కమిటీ సభ్యులను గెలిపించారని అన్నారు.

స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్క కార్పొరేటర్ కు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఉత్తర నియోజకవర్గం నుండి స్టాండింగ్ కమిటీ మెంబర్లుగా పోటీ చేసిన కార్పొరేటర్లు వి ప్రసాద్, శశికళ గెలుపొందడం అభినందనీయమన్నారు.

# ప్రజా మరుగుదొడ్లను శుభ్రం చేయండి

## - జివిఎంసి అదనపు కమిషనర్ డా.వి. సన్యాసి రావు



విశాఖపట్నం : ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరచాలని జివిఎంసి అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు శానిటరీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 6వ జోన్ 86వ వార్డు పరిధిలోని కూర్మన్నపాలెం, వడ్లపూడి, ఫక్కీర్ తకియా, సత్తివాని పాలెం, షీలా నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఫక్కీర్ తకియాలోని ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి, వాటిని ఉపయోగించిన వెంటనే శుభ్ర పర్చాలని, చుట్టుపక్కల బ్లీచింగ్ జల్లించాలని, ఫినాయిల్ ఎప్పటికప్పుడు ఉపయోగించాలని, నీరు సమృద్ధిగా ఉండే విధంగా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్తను వేరు వేరుగా సేకరించాలని ఆదేశించారు. పిన్ పాయింట్ వారీగా పారిశుద్ధ్య కార్మికులను సర్దుబాటు చేయాలని, ఎవరికి నిర్దేశించిన పనిని వారిచే చేయించాలని ఆదేశించారు.

బయోమెట్రిక్ హాజరు అయిన వెంటనే మొదటగా ప్రధాన రహదారులను శుభ్రం చేయాలని, తదుపరి డోర్ టు డోర్ చెత్త సేకరించాలని, అనంతరం కాలువలు శుభ్రం చేయించాలని సచివాలయ శానిటరీ కార్య దర్శిని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడం గానీ, మల మూత్ర విసర్జన చేయడంలాంటివి జరగకుండా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రతిరోజు పారిశుద్ధ్య సిబ్బంది వస్తున్నది లేనిది ఆరా తీశారు. ఈ పర్యటనలో వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ శానిటరీ కార్యదర్శి, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు కూడు, గూడు, గుడ్డతో పాటు విద్య, వైద్యం కూడా అవసరం

## - రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా వైయస్ జగన్ పనిచేస్తున్నారు
## - దేవాంగ కుల రాష్ట్రస్థాయి నేతల సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి : పార్టీ స్ట్రక్చర్,పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు అని కాకుండా డైరక్ట్ గా ప్రజలకే పథకాలను చేరవేసే ప్రక్రియను ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపట్టారని ఇది ఒక రకంగా రిస్కీ గేమ్ అయినా, రాష్ట్రంలో అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ఆయన ముందుకు వెళ్తున్నారని దీనికి ప్రజలందరూ వైయస్ జగన్ కు మద్ధతుగా నిలుస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు.తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం దేవాంగ కుల రాష్ట్ర స్థాయి నేతల సమావేశం దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేందర్ బాబు అధ్యక్షతన జరిగింది.సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటీ అగ్రవర్ణాలలోని పేదలకు పార్టీ రహితంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైగా ఆయా వర్గాల ప్రజల అకౌంట్లలోకి నేరుగా వెళ్లాయన్నారు.ఇది కరోనా వంటి సంక్షోభసమయంలో ప్రజలకు ఎంతో మేలు చేసిందని ఆర్థికవేత్తలు సైతం చెబుతున్నారని అన్నారు.ఇదే తెలుగుదేశం పార్టీ పాలనలో అన్నీ కూడా జన్మభూమి కమిటీల ద్వారా అందించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఇది ప్రజలందరు గ్రహించారు కాబట్టే చంద్రబాబుకు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారన్నారు.దేవాంగులకోసం సీఎం వైయస్ జగన్ అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని అవి ఆ కులంలో ప్రతి ఒక్కరికి చేరేలా దేవాంగ కార్పోరేషన్ లో పదవులు చేపట్టిన వారు కృషి చేయాలని కోరారు.

పేదరిక నిర్మూలనకు దేశ చరిత్రలోనే కూడు,గుడ్డ,గూడు మాత్రమే చాలవని విద్య,వైద్యం కూడా అత్యంత ఆవశ్యకమని గుర్తించిన మొట్టమొదటి వ్యక్తి వైయస్ రాజశేఖరరెడ్డి అని అన్నారు.అందుకే ఆయన ఆరోగ్యశ్రీ,ఫీజు రీయంబర్స్ మెంట్ ప్రవేశపెట్టారని తెలియచేశారు.ఆయన తర్వాత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వాటిని నిర్లక్ష్యం చేశారని అన్నారు.చంద్రబాబు వాటిని నిర్వీర్యం చేయడంలో విశ్వరూపం ప్రదర్శించారని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో నూతన ఒరవడి సృష్టించిందన్నారు. బక్కచిక్కిన చేనేత పరిశ్రమ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో పునరుజ్జీవం పోసుకుంటుందని తెలిపారు. ఆరడుగుల చీరను అగ్గి పెట్టెలో అమర్చిన అధ్బుతమైన కళాత్మకమైన నేర్పరులు చేనేతలని అభినందించారు. కేవలం రెండు ఎకరాల స్థలంతో పుట్టి ధనవంతుల అభ్యున్నతి కోసం ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు నాయుడని ఆరోపించారు. ఆర్థికంగా బలమైన కుటుంబంలో పుట్టిన సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రం పేదల కోసం ఆలోచిస్తున్నారని చెప్పారు. పేదల కోసం పనిచేస్తున్న నాయకుడు ఎవరో...ధనవంతుల కోసం పనిచేసే నాయకుడు ఎవరో ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ బిసిలంటే బలహీనవర్గాలు అనే విధంగా తెలుగుదేశం పార్టీ భావించేదని,బిసిలంటే ఎన్నికల సమయంలో వాడుకునే ఓటుబ్యాంకుగా భావించేవారన్నారు.

సీఎం వైయస్ జగన్ మాత్రం బిసిలంటే సమాజానికి వెన్నుముకలుగా భావిస్తు న్నారని అన్నారు.ఓటుబ్యాంకు రాజకీయాలకు సీఎం వైయస్ జగన్ వ్యతిరేకమని,బిసిలు అన్నిరకాలుగా అభివృద్ధిపథంలో పయనించాలనే గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి ఆలోచన లకు అనుగుణంగా బిసిలందరూ రాజకీయంగా,సామాజికంగా ఎదగాలని కోరారు.

శాసనసభ్యులు జోగి రమేష్ మాట్లాడుతూ డబ్బున్నవారిని,బ్యాంకులకు రుణాలు ఎగ్గొట్టినవారిని చంద్రబాబు రాజ్యసభకు పంపారని విమర్శించారు.

# నేటి నుండి మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలు.. ఏఓబీ లో హై అలర్ట్!



విశాఖపట్నం రూరల్ : నేటి నుండి జరగనున్న మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో ఏవోబీ(ఆంధ్ర - ఒడిశా బోర్డర్)లో హై అలర్ట్ ప్రకటించారు. రంగంలోకి అదనపు పోలీస్ బలగాలు విశాఖ ఏజెన్సీలో వాహనాలను తనిఖీలు చేస్తున్నారు ఇన్ఫార్మర్ల నెపంతో గిరిజనులను మిలీషియా హతమార్చే అవకాశముందని భావిస్తున్న పోలీస్ వర్గాలు ఆదిశగా అప్రమత్తపు చర్యలు చేపట్టాయి. మావోయిస్టుల మాయమాటల్లో గిరిజనులు పడొద్దని పాడేరు ఎఎస్పీ జగదీష్ సూచిస్తూ పోలీసులిస్తున్న ఉపాధి శిక్షణను గిరియువత సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఇలా ఉండగా, వారోత్సవాల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ దండకార ణ్యంలో పోలీసులు మావోల కోసం జల్లెడపడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా చింతాగుఫా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ కు చెందిన రెండు బెటాలియన్లు, డీఆర్జీ, ఎస్టీఎఫ్ భద్రతా దళాలు సంయుక్తంగా కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం మళ్లీ తుపాకుల మోత మోగింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య తెల్లవారుజామున కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ క్రమంలో మావోయిస్టులు తొసరపడి కాల్పులు ప్రారంభించినట్లు భద్రతా అధికారులు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులు జరిపారని.. ఈ ఘటనలో ఓ గుర్తు తెలియని మావోయిస్టు మృతి చెందినట్లు సుక్మా ఎస్పీ సునీల్ శర్మ పేర్కొన్నారు. కాగా మావోయిస్టుల వారోత్సవాల దృష్ట్యా పోలీస్ బలగాలు అడవుల్లో గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల నుంచి కూంబింగ్ ఆపరేషన్ ను విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

# వి.యం.ఆర్.డి.ఎ మాస్టర్ ప్లాన్ 2041 లో మార్పులు చేయాలి

## - బీజేపీ శ్రేణులు ధర్నా




గాజువాక: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వి.యం.ఆర్.డి.ఎ మాస్టర్ ప్లాన్ 2041 లో వెంటనే మార్పులు చేయాలని,అభ్యంతరాలు తెలపడానికి మరో నెల రోజులు గడువు ఇవ్వాలని , మాస్టర్ ప్లాన్ అందరికీ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ బీజేపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాదవ్ రాష్ట్ర ఉపాద్యక్షులు విష్ణుకుమార్ రాజు, జిల్లా అద్యక్షులు మేడపాటి రవీంద్ర ఆద్వర్యంలో నగరంలోని వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం వద్ద దర్నా చేసారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళామోర్చా నాయకురాలు సుజాత,జిల్లా ప్రదాన కార్యదర్శులు శివాజీ ప్రసాద్ దామోదర్,పొలిమేర శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి వర్రి లలిత, ఒ.బి.సి మోర్చా జిల్లా అధ్యక్షులు పలి శ్రీనువాసులనాయుడు, ప్రదాన కార్యదర్శి బొండా.యల్లాజీరావు, గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి.నరసింగరావు కో-కన్వీనర్ నాగేశ్వరరావు, 71వ వార్డు అధ్యక్షురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహిత ఆర్కిటెక్చర్‌కు ప్రాచీన కట్టడాల అధ్యయనం

## – గీతం వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ



సాగర్‌నగర్ : సహజ సిద్ధమైన గాలి, వెలుతురు ప్రవేశించే నిర్మాణాలకు ఆర్కిటెక్ట్‌లు డిజైనింగ్ చేసే సమయంలో ప్రాచీన కట్టడాలను అధ్యయనం చేయాలని, వీలైనంత వరకు పర్యావరణ హిత నమూనాలను రూపొందించాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మరియు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సంయుక్తంగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మంగళవారం తేది: గీతం వైస్ ఛాన్స్‌లర్ ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. ఎయిర్ కండిషనర్లు ఇతరత్రా విద్యుత్ ఉపకరణాలు ద్వారా దీర్ఘ కాలికంగా కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని ఆర్కిటెక్ట్‌లు నూతన డిజైనింగ్‌లతో ప్రజల అభిరుచులలో మార్పులు తేవాలని సూచించారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆన్‌లైన్ శిక్షణా విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ జయశ్రీ దేశ్‌పాండే మాట్లాడుతూ గత 16 సంవత్సరాలలో దేశంలోని ఆర్కిటెక్చర్ అధ్యాపకులకు 300 లకు పైగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని, గత రెండేళ్ళుగా కరోనా కారణంగా ఆన్‌లైన్ శిక్షణకు ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. దేశంలో ఆర్కిటెక్చర్ విద్యా నైపుణ్యాలను బలోపేతం చేయాలని కోరారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరక్టర్ ప్రొఫెసర్ మోహన్ మాట్లాడుతూ ఇంటిలోపల గాలి, వెలుతురు, ధారాళంగా ప్రవేశించడానికి సరిఅయిన డిజైనింగ్‌తో కిటికీల నిర్మాణం ఎంత అవసరమో నిలువెత్తు కట్టాడాలకు అన్ని దశల నుంచి గాలి, వెలుతురు సమస్థాయిలో ఉండటానికి ప్రణాళిక అవసరమన్నారు. భవనాల సురక్షత, నివసించే వారి ఆరోగ్యం దృష్ఠ్యా 1958 నుంచి వెంటిలేషన్ ఆర్కిటెక్చర్ పై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు. నిలువెత్తు భవన నిర్మాణంలో సహజ సిద్ధమైన వెంటిలేషన్ పద్ధతులను అవలంభించడం వల్ల ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించ వచ్చునన్నారు. నిలువెత్తు బహుళ అంతుస్తుల నిర్మాణం వల్ల ఆ భవనాలపై వివిధ దిశల నుంచి గాలి వత్తిడి ప్రభావం చూపుతుందన్నారు. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. గీతంలో జరిగే ఎఫ్.డి.పి పై దేశ,విదేశీ నిపుణులు హజరై నూతన సాంకేతిక అంశాలు వివరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్‌లు కృష్ణ కాశీ, బంధన్ మిశ్రా వ్యవహరించారు.

# ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2 లక్షల 46 వేల కోట్లు

## రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

న్యూఢిల్లీ : ప్రత్యక్ష పన్నుల ద్వారా 2021-22 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 2 లక్షల 46 వేల 519 కోట్ల రూపాయలు వసూలైనట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2020-21లో ఇదే కాలంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో వసూలైన మొత్తం 1 లక్ష 17 వేల 783 కోట్లు అని తెలిపారు. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోవడం, పన్ను చెల్లింపుదారుల్లో పెరిగిన ఆత్మవిశ్వాసం, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది ముందస్తు పన్ను చెల్లింపులు అత్యధికంగా ఉండటంతో ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు గణనీయంగా పెరగడానికి కారణాలుగా మంత్రి విశ్లేషించారు. రెండో త్రైమాసికం ఇప్పుడే మొదలైనందున ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు ఏమేరకు వసూలు కాగలవో అంచనా వేయలేమని మంత్రి అన్నారు. అయితే ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పరోక్ష పన్నుల (జీఎస్టీ-నాన్ జీఎస్టీ కలిపి) ద్వారా 3 లక్షల 11 వేల 398 కోట్ల రూపాయలు వసూలైనట్లు మంత్రి చెప్పారు. వివాద్-సే-విశ్వాస్ పథకం కింద ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన వివాదాలను గణనీయమైన సంఖ్యలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి చెప్పారు. ఈ పథకం కింద స్వీకరించిన డిక్లరేషన్లు 28.73 శాతం పెండింగ్ టాక్స్ వివాదాలున్నట్లు తెలిపారు. ఈ విధంగా పరిష్కారానికి నోచుకునే వివాదాల ద్వారా ప్రభుత్వానికి కూడా అదనంగా పన్ను ఆదాయం సమకూరుతుందని అన్నారు. ఈ ఏడాది త్రైమాసికంలో గణనీయమైన మొత్తాల్లో ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్ళు ఆర్థిక రంగం తిరిగి దారిన పడుతోందని చెప్పడానికి నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. పన్నుల వసూళ్ళు పెరిగితే దానికి అనుగుణంగా ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై పెట్టే ఖర్చు కూడా పెరుగుతుంది తద్వారా జాతీయ స్థూల ఉత్పత్తిని అది ప్రభావితం చేస్తుందని మంత్రి తెలిపారు.



### సీఎస్ఆర్ ప్రాజెక్ట్‌లు లోకల్‌గానే చేపట్టాలి

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా కంపెనీలు స్థానికంగానే సామాజిక కార్యకలాపాలను నిర్వహించే విధంగా నిబంధనలను మారుస్తూ కంపెనీల చట్టాన్ని సవరించినట్లు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రావ్ ఇంద్రజిత్ సింగ్ మంగళవారం రాజ్యసభలో విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా చెప్పారు. సీఎస్ఆర్ ప్రాజెక్ట్‌ల అమలులో స్థానిక ప్రాంతాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నది కేవలం మార్గదర్శకం మాత్రమే అని చెప్పారు. సవరించిన కంపెనీల చట్టంలో పొందుపరచిన నియమ నిబంధనల ప్రకారం కంపెనీలు సీఎస్ఐర్ కార్యకలాపాల కింద చేపట్టే ప్రాజెక్ట్‌ల విషయంలో జాతీయ ప్రాధాన్యతలు స్థానిక ప్రాంత ప్రాధాన్యతల మధ్య సమతుల్యత ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ చట్టం కింద సీఎస్ఐర్ కార్యకలాపాల్లో కంపెనీ బోర్డుదే తుది నిర్ణయం అవుతుంది. సీఎస్ఆర్ కార్యకలాపాల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ వంటివి సీఎస్ఐర్ కమిటీ సిఫార్సుల మేరకు ఉంటుందని అన్నారు. ఫలానా కార్యకలాపాలకు ఇంత మొత్తం ఖర్చు చేయాలని ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వబోదని తెలిపారు.

# జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన జిల్లా కలెక్టర్, వీఎంఆర్డీఏ చైర్మన్

## పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న అధికారులకు మంత్రి అవంతి ఘన సన్మానం




విశాఖపట్నం : జిల్లా కలెక్టర్ గా వినయ్ చంద్ రెండేళ్ల రెండు నెలల కాలంలో జిల్లా ప్రజల మన్ననలు పొందారని. వీఎంఆర్డీఏ కమిషనర్ గా కోటేశ్వరరావు నగరాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఇటీవలే వీరిద్దరినీ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత హొదాలతో జిల్లా నుంచి బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా మంత్రి వారిద్దరినీ సర్క్యూట్ హౌస్ లో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రెండేళ్ల కాలంలో కలెక్టర్ వినయ్ చంద్ జిల్లా ప్రజలతో మమేకమయ్యారని.. కరోనా కష్ట సమయంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేసి ఆయన మెప్పు పొందారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ చేయడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. ప్రజాప్రతినిధులుగా జిల్లా సమస్యలను ఆయన వద్దకు తెలుకెళ్లగానే పరిష్కరించేవారని అన్నారు. కలెక్టర్ గా జిల్లాకు ఆయన చేసిన సేవలను మాతోపాటు ప్రజలు కూడా గుర్తు పెట్టుకుంటారని అన్నారు. వినయ్ చంద్ తెలుగువారు కావడం గర్వకారణం అన్నారు. ఆరోగ్యశ్రీ సీఈఓగా ఆయన ఉన్నత హొదాలో బదిలీ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు అభినందనలు తెలిపారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వరరావు గురించి మాట్లాడుతూ. విశాఖ-భోగాపురం వయా భీమిలీ కారిడార్ అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. నగరాభివృద్ధిలో ముఖ్య మంత్రి మరియు ఎం.పి విజయసాయిరెడ్డి ఆదేశాలను పాటించి నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలను కలుపుకుంటూ వెళ్లారని కొనియాడారు. కోటేశ్వరరావు కర్నూలు జిల్లా కలెక్టర్ గా ఉన్నతహొదాలో బదిలీ కావడం సంతోషించదగ్గ విషయమని.. భవిష్యత్తులో ఇరువురూ ఉన్నత పదవులు అలంకరించాలని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

ఈ సన్మాన కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు నగర మేయర్ హరి వెంకట కుమారి, ప్రభుత్వ చీఫ్ విప్ బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్నాథ్, తిప్పల నాగిరెడ్డి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టుమూరి సతీష్, వీఎంఆర్డీఏ చైర్ పర్సన్, విశాఖ తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల, నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కె కె రాజు, నగర వైసీపీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్,జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీను, అల్లు శంకర్,వైసీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు



**కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ** ప్రకృతిపరంగానే కాకుండా ఎన్నో వనరులున్న విశాఖలో రెండేళ్లు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించడం తన అదృష్టమని అన్నారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు.. జిల్లా అభివృద్ధిలో భాగమవటం.. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎల్ జీ పాలిమర్స్ తోపాటు మరికొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు.



**వీఎంఆర్డీఏ కమిషనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ** రెండేళ్ల కాలంలో సీఎం జగన్ ఆదేశాల మేరకు నగరాభివృద్ధిలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. నగరాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయడం, ఫ్లై ఓవర్, ఎన్ఏడీ జంక్షన్, ఐటీ సైజ్ రోడ్లు పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. కైలాసగిరిపై అత్యాధునికమైన ప్లానిటేరియం నిర్మాణానికి రూపకల్పన చేశామని అన్నారు. ప్రజాప్రతినిధులు, కలెక్టర్, అధికారులు ఎంతో సహకరించారని అన్నారు.











VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com